## సింగరేణి పరిరక్షణకు బొగ్గు బ్లాకులను కేటాయించాలి

### హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్







గురువారం 9 ఏప్రిల్ 2026 పేజీలు : 8







# అదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి వేగంగా అడుగులు

**ఢిల్లీలో కేంద్రమంత్రులు జి.కిష న్ రెడ్డి, శ్రీ రామ్మోహన్ నాయుడు ల సంయుక్త మీడియా సమావేశం**

**సమావేశంలో పాల్గొన్న ఆది లాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్**

ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తు న్నా ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అడుగులు వేగం గా పడుతున్నాయి. తాజాగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి సైతం ఆదిలా బాద్ జిల్లా బోథ్ అసెంబ్లీ ని యోజకవర్గంలోని పిప్పిరి గ్రా మంలో నిర్వహించిన బహి రంగ సభలో వచ్చే జూన్ లో ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కు శిలాఫలకం వేస్తామని ప్రకటిం చారు.

# సామాన్యులకు జరిమానాలు! ప్రభుత్వశాఖలపై జాలి!

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని ప్రభుత్వ కార్యాలయాలు ఆస్తి పన్ను చెల్లింపుల్లో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం.లక్షల రూపాయల బకాయిలు పేరుకుపోయినా సంబంధిత శాఖలు చెల్లిం పుల విషయంలో ముందడుగు వేయకపోవ డం,మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయంపై ప్రభావం చూపుతోంది.ప్రజల నుంచి కఠినం గా పన్నులు వసూలు చేస్తున్న అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల విషయంలో మాత్రం మృదువైన వైఖరి అవలంబిస్తున్నారన్న విమ ర్శలు వినిపిస్తున్నాయి.



# మాతా శిశు సంరక్షణకు కృషి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయించ డం ద్వారా మాతా శిశు సంరక్షణకు కృషి జరుగుతోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచి ర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్నీ మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్ఎంఓ శ్రీధర్‌లతో కలిసి ఆయన హాజర య్యారు.

# అదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి వేగంగా అడుగులు





**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 8 (ప్రజా జ్యోతి)** ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తు న్నా ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అడుగులు వేగం గా పడుతున్నాయి. తాజాగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి సైతం ఆదిలా బాద్ జిల్లా బోథ్ అసెంబ్లీ ని యోజకవర్గంలోని పిప్పిరి గ్రా మంలో నిర్వహించిన బహి రంగ సభలో వచ్చే జూన్ లో ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కు శిలాఫలకం వేస్తామని ప్రకటిం చారు. అదిలాబాదులో ఎయిర్పోర్ట్ నిర్మాణం పట్ల స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్న తరుణంలో ఈ పను లను తొందరలోనే ప్రారంభిం చేలా ప్రజల్లో విశ్వాసం కలిగే లా అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తమదైన శైలిలో ఢిల్లీ లో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తాజాగా బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి రామ్మోహన్ నా యుడు ఆధ్వర్యంలో ఆదిలా బాద్ పార్లమెంట్ సభ్యులు గో డం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు ప్రజల్లో విశ్వాసం క లిగించేలా ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించి మం త్రులతో ఎయిర్పోర్ట్ నిర్మాణం పనుల పై ప్రభుత్వ అభిప్రా యాన్ని ప్రకటింపజేశారు. కేం ద్రమంత్రి జి కిషన్ రెడ్డి మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పా రు.ఆదిలాబాద్ లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉన్నదని, ఆస్థ లంలో నూతన వి మానాశ్ర యం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉందని పేర్కొన్నా రు. ఈ విషయంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమాన యాన శాఖ మంత్రి రామ్మోహ న్ నాయుడు తో కలిసి చర్చిం చి నట్లు వెల్లడించారు. ఆది లాబాద్ ఎంపీ నగేశ్, ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంక ర్ లతో తో పాటుగా సివిల్ ఏవియేషన్ అధికారులు, డిఫె న్స్ అధికారులు, వికాస్ రాజ్, ఆదిలాబాద్ కలెక్టర్ పాల్గొ న్నారు. మరో కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మా ట్లాడుతూ ఆదిలాబాద్ విమా నాశ్రయానికి సంబంధించి బు ధ వారం ఇవాళ కీలకమైన సమావేశం జరిగిందని తెలి పారు. ఎప్పటినుంచో తెలంగా ణలో ఒకే విమానాశ్రయం ఉం దని, కేవలం హైదరాబాద్ ఒ క్కటే ఉందని అన్నారు. మిగి లిన ప్రాంతాల్లోనూ విమానాశ్ర యాలుండాలనేది తెలంగాణ ప్రజల ఆకాంక్ష అన్నారు.దీనికి తగ్గట్లుగానే ఫీజిబిలిటీకి తగ్గ ట్లుగా విమానాశ్రయాలు ని ర్మించాలనేది ప్రధానమంత్రి ఆలోచన అని అన్నారు. అం దులో భాగంగా వరంగల్ లో విమానాశ్రయానికి అడుగులు ముందుకు వేస్తున్నా ముందు న్నారు.మరో మూడు నెలల్లో దీనికి ఫౌండేషన్ వేయ బోతు న్నాం అన్నారు.తెలంగాణకు ముఖద్వారమైన.. ఆదిలాబా ద్ లోనూపర్యాటకానికి, వివిధ వాణిజ్య కార్యక్రమాలను ప్రో త్సహించేలా విమానాశ్రయం రావాలని చిరకాల డిమాండ్ అన్నారు. కిషన్ రెడ్డి తో నిరం తరం చర్చిస్తూ వివిధ ఫీజిబు ల్ ప్రాంతాల్లో విమానాశ్రయా ల నిర్మాణంపై దృష్టి సారిం చా మన్నారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్ లో 360 ఎకరా లకు సంబంధించిన డిఫెన్స్ స్థలంలో విమానాశ్రయం ని ర్మించాలనుకున్నామన్నారు.గతేడాది కిషన్ రెడ్డి ఆధ్వర్యం లో డిఫెన్స్ మినిస్టర్ ని కూడా కలిశామని అన్నారు. దీనికి డిఫెన్స్ మినిస్ట్రీ అంగీకారం తెలిపిందని అన్నారు. ఈ స్థ లంలో ప్రజానీకం కోసం విమా నాశ్రయానికి అంగీకారం తెలి పిందని అన్నారు.ఆదిలాబాద్ లో విమానాశ్రయానికి అదనం గా మరో 450 ఎకరాల స్థలం అవసరమని, రాష్ట్ర ప్రభు త్వానికి భూసేకరణ డిమాండ్ ఇచ్చాం అన్నారు.దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలం గా స్పందించిందని చెప్పారు. కంద్ర మంత్రి సంపూర్ణ సహకా రం ఉంటుందని తెలిపారు. విమానాశ్రయానికి సంబం ధించి కీలకమైన నిర్ణయం తీసుకున్నారు.మొదట దీన్ని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆధ్వ ర్యంలో నిర్మించాలని అనుకు న్నామని, కానీ డిఫెన్స్ మిని స్ట్రీకి వ్యూహాత్మకమైన ప్రాం తం కావడం, వైమానిక దళం ట్రైనింగ్ కు కీలకమైనప్రాంతం కావడంతో ఈ విమానాశ్రయా న్ని డిఫెన్స్ మినిస్ట్రీ నిర్మించా లని నిర్ణయించింది. దీంట్లో ఒక పక్కన సామాన్య ప్రజల కోసం విమానసేవల టర్మినల్ ను ఎయిర్ పోర్ట్ అథారిటీ ని ర్మించనుందని అన్నారు.సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీ, డిఫెన్స్ మినిస్ట్రీ, రాష్ట్ర ప్రభుత్వం కలి సి.. ఏప్రిల్ 17 నాడు క్షేత్రస్థా యిలో సర్వే చేసిన తర్వాత రన్ వే ఓరియంటేషన్ పై నిర్ణయం తీసుకుంటారు. ఆ ఫీల్డ్ విజిట్ తర్వాత, డిఫెన్స్ తర్వాత మాస్టర్ ప్లాన్ కు అం గీకారం తెలియ జేస్తామన్నా రు. ఆ తర్వాత ఫౌండేషన్ కు ప్లాన్ చేస్తాం అన్నారు. ఇందు కు అవసరమైన 450 ఎకరాల స్థలాన్ని అప్పజెప్పాల్సిన బా ధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని పేర్కొన్నారు. వారికి సమాచా రం ఇచ్చామని,వారు దానికి అంగీకారం తెలిపారని చెప్పా రు.చాలా సానుకూలంగా మీ టింగ్ జరిగింది. వీలైనంత త్వ ర గా ఈ విమానాశ్రయానికి భూమిపూజ చేసుకుంటామ ని, అన్ని డిపార్ట్ మెంట్స్ కలిసి సమావేశమైనప్పుడే అని అన్నారు.ఏమైనా చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని, ఇవాళ్టి సమా వేశంలో సానుకూలంగా ఫలి తం వచ్చిందని ఆయన అ న్నారు.

భూసేకరణలో ఎలాం టి సమస్యలు లేవని ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంక ర్ లు చెప్పారు.ఆదిలాబాద్ చాలా ఐడియల్ లొకేషన్ అని,భవిష్యత్తులో మంచి డి మాండ్ ఉన్న ప్రాంతం ఇదని, ఒక కమర్షియల్ హబ్ గా డెవ లప్ అయ్యే అవకాశం ఉందని అన్నారు. జేవర్ విమానాశ్ర యం, యూపీ ప్రభుత్వం పీపీ పీ మోడల్ లో చేసుకుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం డెవ లప్ చేయాలంటే రాష్ట్రం భూ మిని మాకు అప్పగించాలని అన్నారు. ఆదిలాబాద్ విష యంలో డిఫెన్స్ కు భూమి ఉంది కాబట్టి దాన్ని రక్షణ శా ఖకు అప్పగిస్తే వారు నిర్మించి అక్కడ సివిల్ ఆపరేషన్స్ కు అవకాశం ఇస్తారని పేర్కొన్నా రు.ఇలాంటి 36 విమానాశ్ర యాలు దేశవ్యాప్తంగా ఉన్నా యని,రాష్ట్ర ప్రభుత్వం నుంచి లిఖితపూర్వక సమాధానం వచ్చిన తర్వాత ముందు కె ళ్తాం అని అన్నారు. విమానా శ్రయానికి 600 నుంచి 700 ఎ కరాలు అవసరం ఉందని,పెద్ద పెద్ద విమానాశ్రయాలు భవి ష్యత్ కోసం కావాలంటే ఎట్ట కేలకు ఆదిలాబాద్ విమానా శ్రయం ఏర్పాటుకు కేంద్రం ఉ న్నత స్థాయి సమావేశం నిర్వ హించి మరో ముందడుగు వే యడం శుభపరిణామమని ఎంపీ గోడం నగేష్ తెలిపారు.

## డా. బి అర్.అంబేద్కర్ జీవిత చరిత్ర..

నాటక ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ



**గుడిహత్నూర్ , ఏప్రిల్ 08, (ప్రజా జ్యోతి) :** ఇచ్చోడ మాల కుల సంఘం కమిటీ హాల్ లో బుదవారం ఇచ్చోడ మండల అధ్యక్షులు బొజ్జ లక్ష్మణ్ ఆధ్వర్యం లో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి అర్. అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన పోస్టర్లను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 21 న ఉట్నూర్ లో సాయంత్రం 5 గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, అనంతరం 6 గంటల నుంచి నాటక ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ జీవిత చరిత్రల పై పిల్లలతో చర్చించాలని, ఉన్నత చదువు విషయంలో పిల్లలను మోటివేట్ చేసేందుకు ఆయన చరిత్ర ఎంతో ఉపయోగపడు తుందన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి సమసమాజ స్థాపనకు శ్రమించిన మహనీయుడు డా. బీ. ఆర్. అంబేద్కర్ అని ఆయన స్పష్టం చేశారు. అంబేద్కర్ ఒక్క సంప్రదాయానికో, ఒక్క కులానికో చెందినవారు కాదని, అందరివాడని, ఆయన జీవితం ఒక సందేశంగా మనందరం గుర్తు పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు బొజ్జ రవి, మైల మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాసర సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన వీడీసీ..



**బాసర ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)** బాసర గ్రామ ప్రథమ పౌరుడు తీగల వెంకటేష్ గౌడ్ ను గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సర్పంచును గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మొట్టమొదటిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి బాసర కు రావడం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పరచడంతో పాటు ప్రథమ పౌరుడిగా ఎన్నికైన సర్పంచ్ వెంకటేష్ గౌడ్ అందరి సహకారంతో కృషి చేశారని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. బాసర క్షేత్రాన్ని అన్ని విధాలుగా అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి పరుచుకుని దేశంలోనే నెంబర్ వన్ గా దేవాలయాన్ని, క్షేత్ర మహిమను అందరికీ తెలిసేలా కృషి చేద్దామని వెంకటేష్ గౌడ్ అన్నారు.

## సేఫ్ మదర్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**కరీంనగర్ :** ప్రజాపాలన ప్రగతి పథకాలలో భాగంగా సేఫ్ మదర్ డే కార్యక్రమం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి జీజీహెచ్ లో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ ప్రతి కుటుంబం మరియు సమాజం యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.

# సామాన్యులకు జరిమానాలు!ప్రభుత్వశాఖలపై జాలి!





**మంచిర్యాలరూరల్ ఏప్రిల్08(ప్రజాజ్యోతి)** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు ఆస్తి పన్ను చెల్లింపుల్లో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం.లక్షల రూపాయల బకాయిలు పేరుకుపోయినా సంబంధిత శాఖలు చెల్లింపుల విషయంలో ముందడుగు వేయకపోవడం,మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయంపై ప్రభావం చూపుతోంది.ప్రజల నుంచి కఠినంగా పన్నులు వసూలు చేస్తున్న అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల విషయంలో మాత్రం మృదువైన వైఖరి అవలంబిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీ రాజ్ సబ్‌డివిజన్ కార్యాలయం సుమారు 22,69,018 బకాయిలతో అగ్రస్థానంలో ఉన్నట్లు తెలిసింది. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీపై 16,13,185 పోస్ట్ ఆఫీసుపై 15,31,066, సెంట్రల్ వాటర్ సెంటర్ కార్యాలయంపై 14 లక్షలకుపైగా బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. గిరిజన శిశు సంక్షేమ బాలికల హాస్టల్‌పై 11,28,359, మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయంపై 9,96,112, షాదీఖానాపై 9,18,888 బకాయిలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా జిల్లా డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ కార్యాలయాలపై సుమారు 7,51,036, మంచిర్యాల పోలీస్ స్టేషన్‌పై 5,07,042, తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థపై 3,55,640,చిల్డ్రన్ హోమ్‌పై 3,27,466 బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది.అదేవిధంగా డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్‌కార్యాల యంపై 2,15,260, మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై1,81,811శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌పై 1,22,603, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంచిర్యాల శాఖపై 2,00,317 వరకు బకాయిలు ఉన్నట్లు సమాచారం. ఈ బకాయిలు నెలల తరబడి పెరుగుతూ ఉండటంతో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సంబంధిత ప్రభుత్వ కార్యా లయాలకు చట్టప్రకారం రెడ్ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. తక్షణమే బకాయిలు చెల్లించాలని నోటీసుల్లో సూచించిన ప్పటికీ, చాలా కార్యాలయాలు "బడ్జెట్ లేదు", "అనుమతులు రావాలి" వంటి కార ణాలు చూపుతూ చెల్లింపులను వాయిదా వేస్తున్నట్లు తెలిసింది. మరోవైపు సాధారణ పౌరులు, చిన్న వ్యాపారులు,ఇళ్ల యజమానుల నుంచి మాత్రం మున్సిపల్ అధికారులు కఠినంగా పన్నులు వసూలు చేస్తున్నారు. గడువు దాటితే జరిమానాలు, కనెక్షన్ నిలిపి వేత,ఆస్తుల సీజ్ వంటి చర్యలు తీసుకుం టుండగా,ప్రభుత్వ కార్యాలయాలపై మాత్రం అదే కఠినతరం చర్యలు తీసుకోకపోవడం ప్రశ్నార్థకంగా మారింది.దీంతో "ప్రజలకు ఒక న్యాయం ప్రభుత్వ కార్యాలయాలకు మరో న్యాయమా?"అనే విమర్శలు వినిపిస్తు న్నాయి.ప్రజలకు మార్గదర్శకంగా ఉండాల్సిన ప్రభుత్వ విభాగాలే పన్నులు చెల్లించకపోతే,సామాన్య ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతాయని నిపుణులు ఆరోపిస్తున్నారు. పన్నులు చెల్లించని ప్రభుత్వ కార్యాల యాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే, మున్సిపల్ ఆదాయంలో లోటు పెరిగి అభివృద్ధి పనులు దెబ్బతింటాయని వారు హెచ్చరిస్తున్నారు.మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆస్తి పన్ను ప్రధాన ఆదాయ వనరుగా ఉండటంతో,ఈ బకాయిల వసూళ్లు అత్యంత కీలకంగా మారాయి.ప్రభుత్వ కార్యాలయాల నుంచే భారీ మొత్తాలు రావాల్సి ఉండ టంతో,వసూళ్ల ఆలస్యమైతే పారిశుద్ధ్యం, మౌలికసదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులకు నిధుల కొరత తలెత్తే పరిస్థితి ఏర్పడుతోంది. ప్రభుత్వ కార్యాల యాలపై ప్రత్యేక దృష్టి సారించి, బకాయిలు వెంటనే వసూలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలపై ఒత్తిడి పెంచే ముందు ప్రభుత్వ విభాగాల నుంచే బకాయిలు వసూలుచేయాలని లేనిపక్షంలో పన్నుల వసూళ్లలో పారదర్శకతపై సందేహాలు మరింత పెరుగుతాయని వారు పేర్కొంటున్నారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు భారీ మొత్తంలో ఉన్న మాట వాస్తవమే.రెడ్ నోటీసులు జారీ చేసాం.శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం.

--కమీషనర్.జి.అన్వేష్

## " నిర్లక్ష్యానికి నిలువెత్తు గాంధీ పార్క్ " పై స్పందన

### పార్కులో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

### మంచిర్యాల జిల్లా జాతీయ హక్కుల పోరాట సమితి నాయకులు



**మంచిర్యాల, 8, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**" ప్రజా జ్యోతి " పత్రికలో మంగళవారం (7 న ) ప్రచురితమైన "నిర్లక్ష్యానికి నిలువెత్తు గాంధీ పార్క్" ప్రత్యేక కథనానికి స్పందన లభించింది. మంచిర్యాల జిల్లా జాతీయ హక్కుల పోరాట సమితి నాయకులు స్పందించి ఈ సందర్భంగా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ, మొన్నటి దాకా మంచిర్యాల మున్సిపాలిటీ గా ఉన్న మంచిర్యాల, నేడు 60 డివిజన్లతో మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు అయి అభివృద్ధి చెందుతున్నప్పటికీ, పట్టణ నడిబొడ్డున ఉన్న " మంచిర్యాల మున్సిపాలిటీ గాంధీ పార్క్ "లో కనీస సౌకర్యాలు లేకపోవడం శోచనీయమని అన్నారు. లక్షలాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెబుతున్నప్పటికీ, ఇక్కడ అలాంటి పనుల ఆనవాళ్లు కనిపించడం లేదని విమర్శించారు.పార్క్‌లో మంచినీటి సౌకర్యం లేకపోవడం, పూల మొక్కలు, పచ్చని గడ్డి, పిల్లలు పెద్దలు కుటుంబాలతో ఆహ్లాదంగా గడపడానికి, పార్కు కాబట్టి చిన్న పిల్లలు ఆడుకోవడానికి ఎలాంటి ఆట వస్తువులు లేకపోవడం అవసరమైన, వసతులు లేకపోవడం ఎవరి నిర్లక్ష్యమని ప్రశ్నించారు. ఇప్పటికైనా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమసాగర్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ ధర్ని మధుకర్‌లకు తమ విజ్ఞప్తి అని,పట్టణానికి ప్రతీకగా నిలిచే ఈ గాంధీ పార్క్ లో తక్షణమే మంచినీటి వసతి సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.కేవలం "గాంధీ పార్క్" అనే పేరుతోనే ఉండి, అక్కడ ఉన్న మహనీయులు గాంధీ, నెహ్రూ కాంస్య విగ్రహాల పరిస్థితి చూసినా బాధ కలుగుతోందని తెలిపారు. మున్సిపల్ అధికారులు కూడా తగిన నిధులు కేటాయించి, అత్యవసరంగా పార్క్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, వేముల అశోక్, గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు వెన్నెల నరసయ్య, బీసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నెపల్లి పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణ పనులను పరిశీలించిన సీపీ



**మంచిర్యాల, 8, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ కన్నెపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణ పనులు పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో, సీపీ గారు అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేసి, ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ దేవయ్య, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఐ భాస్కర్ రావు ఉన్నారు

## జర్మనీలో ఉద్యోగావకాశాలపై మంత్రి వివేక్ ఉన్నతస్థాయి సమావేశం



**మంచిర్యాల, 8,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**తెలంగాణ కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి మంగళవారం జర్మనీలోని హానోవర్ నగరంలో జర్మన్ ఫెడరల్ ఎంప్లాయ్మెంట్ ఏజెన్సీ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశంను నిర్వహించారు. రాష్ట్ర యువతకు విదేశీ ఉపాధి అవకాశాలను విస్తరించే దిశగా ఈ సమావేశం జరిగింది.ఈ చర్చల్లో తెలంగాణ నుంచి జర్మనీకి నైపుణ్యంతో కూడిన మానవ వనరుల పంపిణీ అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా నైపుణ్య కార్మికుల కొరత ఉన్న రంగాల్లో అవకాశాలను గుర్తించడం పై విస్తృతంగా చర్చించారు. అలాగే జర్మన్ ఉద్యోగ మార్కెట్ అవసరాలను తీర్చేందుకు తెలంగాణ సన్నద్ధత---నైపుణ్య ప్రమాణాలు, భాషా శిక్షణ, సర్టిఫికేషన్ ప్రక్రియలపై సమీక్ష చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం యువతను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలను మంత్రి వివరించారు. ముఖ్యంగా తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ ద్వారా నూతన నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తూ, గ్లోబల్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రతినిధి బృందంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఎల్ఈటీఎఫ్) ఎం. దానా కిషోర్, టామ్‌కామ్ జనరల్ మేనేజర్ నాగభారతి, మేనేజర్ అనిల్ కుమార్, పీఎంయూ హెడ్ శ్రీనివాస్ రావు, స్కిల్ టాలెంట్ అక్విజిషన్ హెడ్ బాలా రమణి, శ్రీమతి సరోజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జర్మన్ ఫెడరల్ ఎంప్లాయ్మెంట్ ఏజెన్సీలో ఎర్లీ కెరీర్ కౌన్సెలింగ్ విభాగం అధిపతి లారా బ్రైట్మామీటర్‌ను మంత్రి మరియు ప్రతినిధి బృందం సన్మానించారు.ఈ సమావేశం ద్వారా తెలంగాణ యువతకు జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్మాణాత్మక మార్గాలను ఏర్పరచడంలో కీలక అడుగు పడినట్లు భావిస్తున్నారు.

# గాంధీ పార్కులో చేపట్టిన 24 గంటల నిరవధిక దీక్ష విరమణ

**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** నిన్న మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్కులో ఉదయం 11 గంటలకు ప్రారంభమైన 24 గంటల నిరవధిక దీక్షను ఈరోజు ఉదయం 11 గంటలకు బీసీ నాయకులు విరమింపజేశారు. దీక్షను విరమింపజేసిన నాయకులు మాట్లాడుతూ, బీసీ డిమాండ్లపై ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో మేము చెప్పినటువంటి డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని ఈ రెండు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఈ డిమాండ్ల సాధన లక్ష్యంగా మా ఉద్యమాలు కొనసాగుతాయని రెండు ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘునందన్ మాట్లాడుతూ, దేశ జనాభాలో సగభాగానికి పైగా బీసీ జనాభా ఉన్నప్పటికీ విద్య, ఉద్యోగాలలో, పంచాయతీ నుండి పార్లమెంటు వరకు మా జనాభాకు తగిన వాటా దక్కకపోవడం బాధాకరమన్నారు. దేశ జనాభాలో 10 శాతం కూడా లేని అగ్రకులాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్లు చట్టం చేయడం దుర్మార్గమని విమర్శించారు. అలాగే చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాలు నడుస్తున్న మా న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడం బాధాకరమన్నారు. ప్రభుత్వ ఖజానాను నింపడంలో బీసీలే కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, అలాంటి బీసీ వర్గాలను నిర్లక్ష్యం చేయడం అగ్రవర్ణాలకు తగదని



తెలిపారు. ఇప్పటికైనా బీసీలంతా సంఘటితమై రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ ఉద్యమాన్ని నడిపిస్తున్న గుమ్మల శ్రీనివాస్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. గుమ్మల శ్రీనివాస్ లాగా ప్రతి బీసీ బిడ్డ ఉద్యమాల వైపు కొనసాగినప్పుడే భవిష్యత్ తరాలు బాగుపడే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కర్రే లచ్చన్న, తెలంగాణ గంగపుత్రుల సంఘం జిల్లా అధ్యక్షులు వెన్నెల నరసయ్య, బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సదానందం, బీసీ నాయకులు వేముల అశోక్, కొట్టె నటేశ్వర్, శెట్టిపల్లి గట్టయ్య, రామగిరి రాజన్న చారి, గగ్గూరి రాజన్న, మాచర్ల పోచం, తిరుపతి, అకిరా జాను తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్ ఏరియాలో సమీపంలో 45 గ్రాముల గంజాయి పట్టివేత

### సీజ్ చేసి ఇద్దరిపై ఇద్దరు కేసు నమోదు

### అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### సిర్పూర్ (టి) ఎస్ఐ,డి. సాగర్

**ఏప్రిల్ 8, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) రైల్వే స్టేషన్ సమీపంలోని పరిసర ప్రాంతాల్లో చట్ట వ్యతిరేకంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను స్థానిక పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 45 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సాగర్ బుధవారం తెలిపారు. ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం రైల్వే స్టేషన్ ఏరియాలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న అందిన పక్కా సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు వ్యక్తు లను అదుపులోకి తీసుకుని విచారించారు. వారు బెంగాలీ క్యాంపు నకు చెందిన పంకజ్ మండల్, సిర్పూర్ (టి) గ్రామానికి చెందిన ప్రీతన్ గా గుర్తించారు. వారి వద్ద తనిఖీ చేయగా 45 గ్రాముల గంజాయి దబ్బుమైందని ఎస్సై సాగర్ తెలిపారు. వెంటనే ఆ గంజాయిని సీజ్ చేసి, వారిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భం గా ఎస్సై సాగర్ మాట్లాడు తూ.. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మండలం లో ఎవరైనా గంజాయిని రవాణా చేసినా, విక్రయించినా సేవించినా చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ సాగర్ హెచ్చరించారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు

**మేయర్ దర్ని మధుకర్**




**మంచిర్యాల, 8 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ అన్నారు. "మంచిర్యాల శుభ్రత--ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత" కార్యక్రమంలో భాగంగా బుధవారం 34వ డివిజన్‌లో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. 34వ డివిజన్ సింగరేణి ప్రాంతం అయినప్పటికీ, మున్సిపల్ మరియు సింగరేణి అధికారులు సమన్వయంతో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని మధుకర్ తెలిపారు. ప్రజలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. పర్యటనలో భాగంగా స్థానికులతో మాట్లాడిన మేయర్, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సత్తి రమ్య మహేష్, 34వ డివిజన్ కార్పొరేటర్ అగు సాగర్, 33వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ కుమారస్వామి, 26వ డివిజన్ కార్పొరేటర్ ఇరగదొండ రవి, 30వ డివిజన్ కార్పొరేటర్ కత్రి శ్రీనివాస్, మున్సిపల్, సింగరేణి అధికారులు, సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు వృత్తి విద్య కోర్సు లపై శిక్షణ

**నేటి సమాజంలో పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం విద్యార్థులకు చాలా ముఖ్యం**

**ప్రిన్సిపాల్ అరుణ శ్రీ**



**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి** కొమరం భీం జిల్లా కేంద్రంలో గిరిజన సంక్షేమ బాలికల కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థినిలకు మర్చి 30 నుండి ఏప్రిల్ 10 తేది వరకు ఇంటర్ ర్రిప్ కార్యక్రమంలో భాగంగా వృత్తి విద్య కోర్సులపై శిక్షణ తరగతులు ప్రారంభం ఈ సందర్భంగా తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కళాశాల ఆసిఫాబాద్ ప్రిన్సిపాల్ అరుణశ్రీ మాట్లాడుతూ 2026 సంవత్సరంలో విద్యార్థులు పుస్తకాల జ్ఞానానికి పరిమితం కాకుండా వృత్తి విద్య తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం కోసం ఆసిఫాబాద్ మండల కేంద్రం లో గల మన కంప్యూటర్ రొమ్స్ ఇన్ఫోటెక్‌లో విద్యార్థులు ప్రాక్టికల్ పరిజ్ఞానం పొందుతున్నారు వృత్తి విద్య కోర్సుల్లో నైపుణ్యం సాధించడం వల్ల విద్యార్థినిలకు భవిష్యత్తులో ఉపయోగపడుతుంది అన్నారు నేటి సమాజంలో కంప్యూటర్ పరిజ్ఞానం చాలా ముఖ్యం అని అన్నారు శిక్షణ అనంతరం విద్యార్థినిలకు సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మహేశ్వరి తో పాటు అధ్యాపకులు. ప్రవంతి మయూరి భద్రకాళి విద్యార్థినిలు అంజలి సహన సాక్షి. చిన్నారి తదితరులు పాల్గొన్నారు

## మేట్స్‌కు ఫీల్డ్ అసిస్టెంట్ హోదా, గౌరవ వేతనం ఇవ్వాలి



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లాలో పనిచేస్తున్న సీనియర్ మేట్స్‌ను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించి గౌరవ వేతనం అందించాలని కోరుతూ వారు బుధవారం సంబంధిత అధికారులకు వినతి పత్రం సమర్పించారు. జిల్లా పరిధిలోని 335 గ్రామ పంచాయతీల్లో సేవలు అందిస్తున్న మేట్స్‌ను వారి అర్హతల ఆధారంగా ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మేట్స్‌గా కొనసాగుతున్న వారికి గౌరవ వేతనం మంజూరు చేయాలని కూడా కోరారు. పనుల నిర్వహణలో భాగంగా ఉపయోగిస్తున్న మొబైల్ ఫోన్లకు స్వయంగా రీచార్జ్ చేయాల్సి వస్తోందని, ఆ ఖర్చులను ప్రభుత్వం భరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ వినతిపై అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని మేట్స్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వినతిని తిరుపతి, సోనేరావు, ప్రవీణ్, శ్రీరామ్, దిలీప్ తదితరులు సమర్పించారు.

# స్థిరత్వం లేని నాయకులను వరించని విజయం

**... ప్రజల నమ్మకమే గెలుపు మంత్రం**

**రామకృష్ణాపూర్,ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** రాజకీయాల్లో పార్టీ మార్పులు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం జరిగే రాజకీయ కసరత్తులు రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు మాత్రం తమ తీర్పుతో స్పష్టమైన సందేశం ఇస్తున్నారు. ఇటీవల జరిగిన క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు ఇందుకు అద్దం పట్టాయి.ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి మారడం ఇటీవల కాలంలో సర్వసాధారణంగా మారిపోయింది. ఎన్నికల ముందు రాజకీయ సమీకరణాలు, వ్యక్తిగత లాభాల కోసం నేతలు పార్టీలు మారడం సాధారణ దృశ్యంగా మారింది.అయితే ఈ మార్పులను ప్రజలు గమనిస్తున్నారు. వారు నాయకుల వైఖరిని, నిబద్ధతను, విశ్వసనీయతను ఖచ్చితంగా అంచనా వేస్తున్నారు.

**పార్టీ మారిన వారిపై ప్రజల అసంతృప్తి**

క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన దాదాపు ఏడు మంది కౌన్సిలర్ అభ్యర్థులు బరిలోకి దిగారు. అధికార పార్టీలో చేరితే గెలుపు సులభమవుతుందనే అంచనాతో వారు పోటీ చేసినప్పటికీ, ప్రజలు మాత్రం వారి ఆశలకు చెక్ పెట్టారు.పార్టీ మారిన నేతలను ప్రజలు నమ్మకపోవడం వల్ల వారిని ఓటమిపాలు చేశారు. ఈ ఫలితాలు రాజకీయాల్లో నమ్మకం కోల్పోతే ఎంతటి పార్టీ అయినా గెలిపించలేదనే విషయాన్ని స్పష్టంగా చూపించాయి.

**ప్రజలకు ముఖ్యమైనది సిద్ధాంతం -- నిబద్ధత**

ఈ ఎన్నికలు ఒక కీలకమైన సందేశాన్ని ఇచ్చాయి. ప్రజలు కేవలం పార్టీ పేరును చూసి ఓటు వేయడం కాదు, అభ్యర్థి వ్యక్తిత్వం, ఆయన రాజకీయ ప్రస్థానం, ప్రజా సేవ పట్ల నిబద్ధతను కూడా పరిగణలోకి తీసుకుంటున్నారు.తరచుగా పార్టీలు మారే నేతలను




ప్రజలు అనుమానంతో చూస్తున్నారు. "ఈరోజు ఈ పార్టీ, రేపు ఇంకో పార్టీ" అనే విధంగా వ్యవహరించే నాయకులపై ప్రజల్లో విశ్వాసం తగ్గిపోతోంది.

**స్థిరత్వం లేని రాజకీయాలకు బ్రేక్**

క్యాతనపల్లి ఫలితాలు ఒక స్పష్టమైన ట్రెండును చూపిస్తున్నాయి. రాజకీయాల్లో స్థిరత్వం లేకపోతే ప్రజలు అంగీకరించడం లేదని, నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం తీసుకునే నిర్ణయాలను ఓటర్లే తిప్పికొడుతున్నారని ఈ ఫలితాలు తెలియజేశాయి.

**భవిష్యత్తుకు గట్టి హెచ్చరిక**

ఈ ఎన్నికలు కేవలం స్థానిక స్థాయి ఫలితాలు మాత్రమే కాకుండా, రాష్ట్ర స్థాయి రాజకీయాలకు కూడా ఒక హెచ్చరికగా మారాయి. ప్రజల విశ్వాసం కోల్పోతే ఎలాంటి రాజకీయ వ్యూహాలు పనిచేయవని ఈ తీర్పు స్పష్టం చేసింది.ఇకపై నాయకులు పార్టీ మార్పుల విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. ప్రజలతో ఉన్న అనుబంధం, నిబద్ధత, విశ్వాసం కోల్పోతే గెలుపు సాధ్యం కాదనే గట్టి సందేశాన్ని క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలు మరోసారి రుజువు చేశాయి.

# సింగరేణి పరిరక్షణకు బొగ్గు బ్లాకులను కేటాయించాలి

**హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్**

**మంచిర్యాల, 8 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**సింగరేణి కార్మికుల పరిరక్షణ, బొగ్గు బ్లాకుల కేటాయింపు, వేతన, నివాస సమస్యలను వెంటనే పరిష్కరించాలని హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈనెల 5న జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ మరియు తెలంగాణ జాగృతి సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఐదు తీర్మానాలతో సమ్మెకు వెళ్లడానికి నిర్ణయించినట్లు తెలిపారు.హెచ్ఎంఎస్ కార్యాలయంలో మంగళ వారం యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఆరెల్లి పోషం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా యూనియన్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్ సింగరేణి కార్మికులపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెన్నకి తీయాలని, విజిలెన్స్ ఎంక్వైరీ మెడికల్ బోర్డు పైన కాకుండా, నైని బొగ్గు బ్లాకు పై జరిపించాల న్నారు. బొగ్గు బ్లాకులు సింగరేణికి కేటాయించాలని, కొత్త అండర్ గ్రౌండ్ గనులు తెరవాలని, అలాగే సింగరేణికి బకాయి ఉన్న 52 వేల కోట్లు వెంటనే చెల్లించాలన్నారు.కార్మికులకు హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసి సొంత ఇళ్లు ఇవ్వాలని, పాత వీఆర్ఎస్ పద్ధతిలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని, విజిలెన్స్ కారణంగా ఆపిన మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని, డిపెండెంట్ కార్మికులకు ఆఫీస్ ఆర్డర్స్ వెంటనే ఇవ్వాలని, కౌన్సిలింగ్ క్వార్టర్లకు అల్లొట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వాలన్నారు.ఆర్జీ-1 ఏరియా హాస్పిటల్‌లో సిబ్బంది కొరతను వెంటనే భర్తీ చేయాలని, పీసీ పటేల్ కంపెనీలో



పని చేస్తున్న కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలన్నారు. ఈ సమస్యలను పరిష్కరించ కపోతే సమ్మెకు సిద్ధంగా ఉండమని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రియాజ్ అహ్మద్ (జనరల్ సెక్రటరీ), బోనగిరి సమ్మయ్య (సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్), గాలి కిరణ్ కుమార్ (చీఫ్ వైస్ ప్రెసిడెంట్), ఆరెల్లి పోషం (వైస్ ప్రెసిడెంట్), పల్లె క్రాంతి కుమార్ (బ్రాంచ్ సెక్రటరీ), విజేందర్ రెడ్డి (ఆర్గనైజింగ్ సెక్రటరీ), రాంచందర్ రావు (పిట్ కార్యదర్శి, జీడీకే-1), రాంచందర్ (పిట్ కార్యదర్శి, జీడీకే-2), సంపత్ (పిట్ కార్యదర్శి, జీడీకే-2ఏ), మహేంద్ర (పిట్ కార్యదర్శి, జీడీకే-11), నాగేంద్ర (పిట్ కార్యదర్శి, ఏరియా వర్క్), వరప్రసాద్ (పిట్ కార్యదర్శి, సీహెచ్పీ), రఫీ, రాజశేఖర్, మురళి (సహాయ పిట్ కార్యదర్శులు), మధుకర్ (జీడీకే-11), సంతోష్ (ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్), రాజు, శివ (పీసీ పటేల్ ఎంప్లాయ్) లు పాల్గొన్నారు.

## 12 మంది విద్యార్థులకు అజీమ్ ప్రేమ్ జి ఫౌండేషన్ స్కాలర్షిప్‌లు



**మంచిర్యాల, 8, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన 2025--26 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరం చదువు తున్న 12 మంది విద్యార్థులు అజీమ్ ప్రేమ్ జి ఫౌండేషన్ స్కాల ర్షిప్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.30,000 ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ స్కాలర్షిప్ సౌకర్యం డిగ్రీ పూర్తి చేసే వరకు కొనసాగుతుంది.ఈ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులు డి. కవిత ఎం. గీత, డి. దివ్య, వి. శ్రావణి, ఎస్. ప్రియాంక, జె. అనసూ య, డి. అంజలి, బి. శరణ్య, సి.హెచ్. శ్వేత, జి. శ్రీజ, జె. ఐశ్వర్య, కె. అనిత. విద్యార్థులు ఈ స్కాలర్షిప్‌కు ఎంపిక కావడంతో కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనూష మరియు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## విశ్రాంతి ఉద్యోగస్తులు ఫ్యామిలీ పింఛన్ దారులు సంబంధిత పత్రాలు సమర్పించాలి

**జిల్లా ఖజానా అధికారి**

**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి** సమస్త విశ్రాంతి ఉద్యోగస్తులు ఫ్యామిలీ పింఛన్దారులు 2026 సంవత్సర మునకు గాను జనన ప్రమాణ పత్రము ఈనెల 20 తారీకు లోపు సంబంధిత మీ సేవ సెంటర్ లేక ఐఎఫ్ఎమ్ ఐ ఎస్ పెన్ష నర్స్ ఆప్ ద్వారా లేనియెడల నేరుగా జిల్లా ఖజానా కార్యాల యంలో సమర్పించవలసిందిగా పేర్కొన్నారు సందర్భంగా మాట్లాడుతూ 75 సంవత్సరాలు పైబడిన పెన్షన్ దారులు నేరుగా జిల్లా ఖజానా కార్యాలయంలో ఇవ్వాల్సిందిగా తెలియజే యడమైనది లేనియెడల ఏప్రిల్ నెల పింఛన్ నిలిపివేయాల్సి వస్తుందన్నారు

## పంచాయితీ కార్యదర్శి నుండి ఎంపీవోగా పదోన్నతి

**-- సుమన్ సేవలకు గుర్తింపు**



**జైపూర్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి** ఇందారం గ్రామంలో పంచా యతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన సుమన్ ఇటీవల ఎంపీవోగా పదో న్నతి పొందారు.గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ఉన్నతాధి కారులు గుర్తించి ఈ పదోన్నతి కల్పించినట్లు తెలిసింది. సుమన్ తన సేవా కాలంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేశారు.పారిశుద్ధ్యం, మౌలిక వసతుల మెరుగుదల, ప్రభుత్వ పథకాల అమలులో ప్రజలకు అందుబాటులో ఉండి విశేష సేవలు అందించారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపడంలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, సహచరులు సుమన్‌ను అభినందిస్తూ ఆయనకు మరింత ఉన్నత స్థానాలు దక్కాలని ఆకాంక్షించారు.అధికారులు కూడా ఆయన విధి నిర్వ హణలో చూపిన నిబద్ధతను ప్రశంసించారు.సుమన్ ఎంపీవోగా పదోన్నతి పొందడం గ్రామానికి గర్వకారణమని పలువురు నాయకులు పేర్కొన్నారు.

# మాతా శిశు సంరక్షణకు కృషి
# మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







మంచిర్యాల, 8 ఏప్రిల్ (ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయించడం ద్వారా మాతా శిశు సంరక్షణకు కృషి జరుగుతోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శీ మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్ఎంఓ శ్రీధర్‌లతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. శుద్ధమైన త్రాగు నీరు, నాణ్యమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీల వివరాలను నమోదు చేసి సమయానుసారంగా వైద్య పరీక్షలు, తీసుకోవాల్సిన ఆహారం, పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు. జిల్లాలో ఆరోగ్య ఉపకేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆసుపత్రులు, ప్రభుత్వ దవాఖానాలు, పల్లె--పట్టణ దవాఖానాలు, ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురక్షిత మాతృత్వం, నవజాత శిశు సంరక్షణ, కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించారు. జిల్లాలో మాతా శిశు సంరక్షణ అత్యవసర కేసులకు చికిత్సలు, డయాలసిస్ సెంటర్, తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్, నర్స్ ట్రైనింగ్ కాలేజ్, వైద్య కళాశాల, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మాతా శిశు ఆసుపత్రి ప్రాంతంలో వరద నీటి ఇబ్బందులు ఉన్నందున త్వరలో పూర్తికానున్న కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. లక్షెట్టిపేట సామాజిక ఆసుపత్రి, బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి ద్వారా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చెన్నూర్‌లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు జరుగుతోందన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో అధికారుల సమన్వయంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆశా, ఆరోగ్య కార్యకర్తల నుంచి వైద్యుల వరకు అందరూ కలిసి గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. స్టాఫ్ నర్సులు, సిబ్బందిని నియమించి సేవలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా, స్నేహపూర్వక వాతావరణంలో వైద్యం అందించాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.129.25 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి, రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు జరుగుతోందన్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గైనకాలజిస్ట్ హెచ్ఓడీ డాక్టర్ గరుడ, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ అల్లాడి శ్రీనివాస్, నాందేవ్ శ్రీనివాస్, ఆర్ఎస్ పద్మ, వైద్య కళాశాల సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, ఆశా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. కృషి ఎన్జీవో ద్వారా గర్భవతులకు పండ్లు పంపిణీ చేశారు. మారుమూల ప్రాంతాల్లో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

# పెగడపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

## -- ప్రజలకు ఉపయోగకర సేవలు



జైపూర్, ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో బుధవారం కరీంనగర్‌కు చెందిన ప్రతిమ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ కంటి సమస్యలను పరీక్షించుకున్నారు. వైద్యులు పాల్గొన్న వారికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. కంటి సమస్యలు తీవ్రంగా ఉన్నవారికి మరుసటి రోజు ప్రతిమ ఇన్‌స్టిట్యూట్‌లో ఉచిత శస్త్రచికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. శస్త్రచికిత్సలకు సంబంధించిన మొత్తం ఖర్చును సంస్థే భరిస్తుందని, రోగులను ప్రత్యేక బస్సు ద్వారా ఆసుపత్రికి తీసుకెళ్లి తిరిగి గ్రామానికి చేర్చే ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ రామగిరి రామన్న మాట్లాడుతూ, కంటి ఆరోగ్యం ప్రతి వ్యక్తికి ఎంతో ముఖ్యమని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహించడం వల్ల ప్రజలకు మంచి సేవ అందుతున్నదని అన్నారు. పెగడపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతిమ ఇన్‌స్టిట్యూట్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు తేజస్విని, సాయి యోగేష్, కొండ హనుమంత్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ నాగరాజు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం 4 వ డివిజన్ లో అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం



మంచిర్యాల, 8, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4 వ డివిజన్ అంగన్వాడి సెంటర్-2లో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చిన్నారి పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాల పరిచయం చేయడంతో పాటు అన్నప్రాసన నిర్వహించారు. పిల్లలకు పోషకాహారం అందించడం ఎంతో ముఖ్యమని సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రంలో కోడిగుడ్లు, పాల ప్యాకెట్లు వంటి సమతుల ఆహారం క్రమంగా అందించాలంటూ అంగన్వాడి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పి. సుమలత, ఆయా నాగలక్ష్మి, చిన్నారి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో 4 వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ పాల్గొని పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

## ఇంటి పన్నుల వసూళ్లు 15లోపు పూర్తి చేయాలి: ఎంపీవో

### అక్రమ లేఅవుట్‌పై చర్యలు... హద్దురాళ్ల తొలగింపు



జైపూర్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు ఆధ్వర్యంలో మండలంలోని ఇందారం, టేకుమట్ల గ్రామ పంచాయతీలను యాప్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి, పారిశుధ్యం పరిపాలనా అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహిస్తూ ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ఇంటింటి చెత్త సేకరణ సమయంలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధంగా ట్రాక్టర్లకు గన్నీ సంచులు అమర్చాలని తెలిపారు. అలాగే కంపోస్టు షెడ్‌లలో వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేసి ఈ నెల 15వ తేదీ లోపు అన్ని గ్రామ పంచాయతీలలో 100 శాతం వసూలు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో అన్ని రకాల రిజిస్టర్లు సమగ్రంగా నిర్వహిస్తూ, అప్డేట్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ట్రేడ్ లైసెన్సులను వెంటనే రెన్యువల్ చేయించాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆర్థిక దరఖాస్తులకు తక్షణమే సమాధానాలు సమర్పించి పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ ఉదయం 9 గంటలలోపు విధులకు హాజరై గ్రా యాప్‌లో అటెండెన్స్, డీఎస్ఆర్ నమోదు చేయాలని స్పష్టం చేశారు. టేకుమట్ల గ్రామంలో అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్‌పై ప్రజల ఫిర్యాదుతో స్థల పరిశీలన చేసి, అక్కడ ఉన్న హద్దురాళ్లను గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించినట్లు తెలిపారు. అలాగే ఇందిరమ్మ గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ పర్యటనలో ఎంపీవో వెంట సర్పంచ్ ఫయాజుద్దీన్, బల్ల వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు ఏ. సుమన్, శ్రావణి తదితర గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిలో తక్షణమే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి





తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం "బాయి బాట"

**మంచిర్యాల, 8 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సింగరేణిలో తక్షణమే మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు సింగరేణి యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే--5 గనిలో "బాయి బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ అధ్యక్షతన ఆర్కే--5 గనిని సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి కార్మికులతో మాట్లాడుతూ, ఇటీవల శాసనమండలిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సింగరేణిలో తక్షణమే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని, గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉత్పత్తి లక్ష్యాలు, లాభాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి సింగరేణికి రావలసిన 51 వేల కోట్లు వెంటనే విడుదల చేసి సంస్థను ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడాలని అన్నారు. ఆర్కే--5 గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మేనేజర్‌ను కలవగా, సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జాయింట్ సెక్రటరీ పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, ఫిట్ సెక్రటరీ దుర్గం రవికుమార్, ఏరియా నాయకులు గోవిందుల రమేష్, సిహెచ్. సురేందర్ రెడ్డి, చిప్ప రమేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ పాపిరెడ్డి, రాజేశం, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సారు... మా గోడు వినండి!"





## ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడ్డ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు

**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి:** వృత్తినే జీవనాధారంగా మలుచుకొని కుటుంబాలను పోషించుకుంటున్న ఆ ప్రయివేట్ సెక్యూరిటీ గార్డ్ లకు కాంట్రాక్టర్ చేసిన తప్పిదం పెనుశాపంగా మారింది. ఒక్క సారిగా ఉద్యోగాలు కోల్పోయి దిక్కు తోచని స్థితిలో పడ్డారు. పిల్లలు చదువులు, కుటుంబ పోషణకు చేసిన అప్పులు కుటుంబ పోషణ పెనుభారంగా మారాయి. అన్నమో రామచంద్ర అని గత రెండు నెలలుగా ఉద్యోగ అవకాశం కల్పించాలని అధికారులను వేడుకుంటున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. అండగా నిలువాల్సిన పాలకులు కనీస పట్టింపు చేయడం లేదు. సారు మా గోడు వినండని వేడుకుంటున్న సింగరేణి ప్రయివేట్ సెక్యూరిటీ గార్డ్ గత మూడు రోజులుగా చేస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం మందమరి మార్కెట్ లో భిక్షాటన చేస్తూ వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. వీరి దీన స్థితి పై ప్రజా జ్యోతి కథనం......రెండు నెలలుగా ఉద్యోగాలు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్లో పనిచేసిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 12 సంవత్సరాలుగా సింగరేణి సంస్థలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తూ జీవనోపాధి సాగిస్తున్నామని, అయితే ఇటీవల ఎస్ఎన్‌పీసీ సెక్యూరిటీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, తప్పిదాల కారణంగా ఒక్కసారిగా తమను ఉద్యోగాల నుండి తొలగించారని వారు తెలిపారు. దీంతో సుమారు 220 మంది కార్మికులు రెండు నెలలుగా జీతభత్యాలు లేక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారని చెప్పారు. "భార్య పిల్లలను పోషించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం... అప్పులు చేసి బతుకుతున్నాం" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. వారిలో చాలా మంది సింగరేణి ఉద్యోగుల వారసులే కాగా, మరికొందరు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల కారణంగా భూములు కోల్పోయిన భూనిర్వాసితులని తెలిపారు. "సింగరేణినే నమ్ముకుని ఇన్ని సంవత్సరాలు పనిచేశాం... ఇప్పుడు మమ్మల్ని ఇలా వదిలేయడం అన్యాయం" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కొత్త కాంట్రాక్టర్‌కు టెండర్ ఇచ్చి, తమకు మళ్లీ ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతున్నారు. కార్మిక శాఖ మంత్రికి పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోయిందని, స్థానిక జీఎం కూడా తమ సమస్యను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రధాన డిమాండ్లు: వెంటనే కొత్త సెక్యూరిటీ కాంట్రాక్టర్ నియామకం తొలగించిన గార్డులకు తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలి భూనిర్వాసితులు, వారసులకు ప్రాధాన్యత "ఇంకా ఆలస్యం చేస్తే మా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుంది... ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించాలి" అంటూ గార్డులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరి



**జైపూర్ (ఏప్రిల్ 08) ప్రజా జ్యోతి** గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను నివారించేందుకు 9 నుంచి 14 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలు తప్పనిసరిగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని తహసీల్దార్ వనజా రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ వ్యాక్సిన్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. బుధవారం జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ అనిల్, డాక్టర్ ముస్తఫా ఆధ్వర్యంలో హెచ్‌పీవీ వ్యాక్సినే షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వ్యాక్సిన్‌పై ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, ఇది పూర్తిగా సురక్షితమైనదని తెలిపారు. సరైన వయస్సులో టీకా వేయించుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని వివరించారు. ఈ టీకా 9 నుంచి 14 సంవత్సరాల బాలికలకు ఎంతో అవసరమని తల్లిదండ్రులు ముందుండి తమ పిల్లలకు వేయించాలని వైద్యులు కోరారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూన భాస్కర్‌తో పాటు ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి: కలెక్టర్ హరిత





**బెజ్జూర్, ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి** విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలను ఆమె సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల రికార్డులను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల వసతి, భోజన ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యతపై సూచనలు ఇచ్చారు. అలాగే పరీక్ష కేంద్రాన్ని కూడా తనిఖీ చేశారు. తదుపరి మండలంలోని హెల్త్ సెంటర్‌ను సందర్శించి, వైద్య సేవల పరిస్థితిని సమీక్షించారు. అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ రామ్మోహన్ రావుకు ఆదేశాలు జారీ చేశారు. మండల అభివృద్ధి పనుల పురోగతిపై కూడా వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో బి.ఎస్. ప్రవీణ్ కుమార్, కార్యదర్శి వైకుంఠం, సర్పంచ్ సరోజ, ఉప సర్పంచ్ ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక వారోత్సవాలు 6 నుంచి 15 వరకు జయప్రదం చేయాలి

**ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు**

**సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్**




**మంచిర్యాల, 8 ఏప్రిల్ (ప్రజాజ్యోతి):**సీఐటీయూ మంచిర్యాల జిల్లా కమిటీ సమావేశం బుధవారం శ్రీరాంపూర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ హాజరై మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతం, లింగ భేదాలు వంటి సామాజిక అంశాలు దేశంలో ప్రజలను, ముఖ్యంగా కార్మిక వర్గాన్ని ఐక్యం కానివ్వకుండా అడ్డంకిగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఈ సున్నితమైన అంశాలను దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం పాలక వర్గాలు ఉపయోగిస్తూ కార్మిక వర్గ ఐక్యతను విచ్చిన్నం చేస్తున్నాయని, దాంతో తమ స్వార్థ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయని విమర్శించారు. అన్నిరకాల దోపిడీ, అణచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి శ్రామిక వర్గాన్ని విముక్తి చేయడం, పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గ ఆధిపత్యాన్ని స్థాపించడం సీఐటీయూ లక్ష్యమని తెలిపారు. ఏప్రిల్ 6న సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బి.టి. రణదివే వర్ధంతి నుంచి ఏప్రిల్ 15 వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుబంధ సంఘాలన్నీ చురుకుగా పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు నిర్వహిస్తున్న ఆందోళనకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. క్యాంపెయిన్‌లో భాగంగా ఏప్రిల్ 8, 9, 10 తేదీలలో సామాజిక ఉద్యమ నిధిని కార్మికుల నుంచి వసూలు చేయాలని, అన్ని స్థాయిల్లోని సీఐటీయూ యంత్రాంగం ఇందులో పాల్గొనాలని కోరారు. కార్మికులు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై సామాజిక సంఘీభావ నిధికి విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ సందర్భంగా ఏప్రిల్ 11న జిల్లా కేంద్రంలో "రాజ్యాంగ పరిరక్షణ సవాళ్లు" అనే అంశంపై సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సెమినార్‌లో ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సంకె రవి, జిల్లా సహాయ కార్యదర్శి సాంబారి వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు పద్మావతి, ప్రకాష్, లక్ష్మణ్, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ కృషితోనే బహుజన వర్గాలకు ఉన్నత అవకాశాలు

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**



**మంచిర్యాల, 8, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి వల్లనే వెనుకబడిన బహుజన వర్గాలకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. సమాజంలో సమాన హక్కులు, సమాన అవకాశాలను స్థాపించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన అన్నారు. ఈ నెల 14న అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జయంతి వేడుకల నిర్వహణ కోసం ఏరియాల వారీగా ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణకు సంబంధించి సన్నాహక సమావేశంను బుధవారం జీఎం కార్యాలయంలో జి ఎం అధ్యక్షతన నిర్వహించారు. యాజమాన్యం మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాల షెడ్యూల్ రూపొందించినట్లు వివరించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి వల్లనే నేటి రోజుల్లో బహుజన వర్గాల వారు ఉన్నత స్థానాల్లో సేవలందిస్తూ ప్రతిభ కనబరుస్తున్నారని జీఎం శ్రీనివాస్ అన్నారు. సమాన హక్కులు, అవకాశాలు సాధ్యమైనందుకు ఆయన సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అ న్నారు. అంతకుముందు మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని కూడా ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఎస్ఓ టు జీఎం ఎన్. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రమణరావు, డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, ఎస్సీ లైజన్ ఆఫీసర్, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, సీనియర్ పీఓ సురేందర్, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజంపేటలో నేషనల్ సేఫ్ మదర్‌హుడ్ డే కార్యక్రమం



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండల కేంద్రం లోని రాజంపేట, ఏప్రిల్ 8: 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హెల్త్ వీక్ సందర్భంలో రాజంపేట పరిధిలోని ఆడా పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నేషనల్ సేఫ్ మదర్‌హుడ్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో సురక్షిత మాతృత్వానికి సంబంధించిన ముఖ్య అంశాలు, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాతృత్వ ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో మహిళలు మరియు పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలపై ప్రజలకు అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పోచయ్య, ఉపసర్పంచ్ లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ కీర్తి, వార్డ్ సభ్యుడు నానయ్య, ఏఎన్ఎం విమల, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు వనిత, సునిత పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం స్థానిక సమాజంలో సురక్షిత మాతృత్వం, గర్భిణీ స్త్రీల శ్రేయస్సు, మరియు పిల్లల ఆరోగ్యంపై దృష్టి పెట్టే దిశగా ఒక మంచి స్ఫూర్తి కలిగించిందని అధికారులు తెలిపారు.

## వివేకవర్ధిని డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.




**మందమర్రి ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి):** వివేకవర్ధిని డిగ్రీ కళాశాల స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తి కావడం సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు మందమర్రి పట్టణంలోని సాయి మిత్ర గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఊదరి చంద్రమోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, విద్యతో పాటు నైతిక విలువలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యా సంస్థల పాత్ర చాలా కీలకమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ప్రస్తుత విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. 25 ఏళ్ల ప్రయాణంలో కళాశాల సాధించిన విజయాలను స్మరించుకున్న ఈ వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి.

## సమ్మె చేస్తున్న టివిఏఈ జెఏసి ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సమ్మె శిబిరాన్ని సందర్శించిన సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్**




**మంచిర్యాల, 8 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా పరిధిలోని ఆర్టిజన్స్ మరియు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. బుధవారం జరిగిన ఈ సమ్మె శిబిరాన్ని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ సందర్శించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో విద్యుత్ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అందులో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, విద్యార్హతల ఆధారంగా ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని కోరారు. ఒకే సంస్థలో ఒకే విధమైన నిబంధనలు ఉండాలని తెలిపారు. అనుమాండ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించడంతో పాటు, పీస్‌రేట్ కార్మికులకు జి.ఓ నెం.11 ప్రకారం వేతనాలు అమలు చేయాలని అన్నారు. విద్యుత్ సంస్థల్లో 2016కు ముందు పనిచేస్తున్న వారిని ఆర్టిజన్లుగా గుర్తించాలని, 2026 పీఆర్సీ (వేతన సవరణ)ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సంకె రవి, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు దేవదాస్, ప్రకాష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అవసరం




-- జిల్లా కలెక్టర్ కె. హరి



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి జిల్లా కేంద్రం, ఏప్రిల్ 8:** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఆసుపత్రి పర్యవేక్షకులు డా. ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. సుబోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిని ప్రభుత్వ ఆసుపత్రిగా మార్చి 50 పడకల నుంచి 330 పడకల సామర్థ్యానికి పెంచినట్లు తెలిపారు. దీనికి అనుగుణంగా సిబ్బంది నియామకం, ఆధునిక వైద్య పరికరాల సమీకరణ జరుగుతోందన్నారు. నిపుణులైన వైద్యులను నియమించడం ద్వారా ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగిందని పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లభిస్తున్న నిధులను అత్యవసర మందులు, ఆక్సిజన్, ఇతర పరికరాల కొనుగోలుకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. అదనపు అవసరాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఖాళీ స్థలాన్ని పార్కింగ్ కోసం వినియోగించాలని, అలాగే నిబంధనల మేరకు ప్రైవేట్ మెడికల్ షాప్, జిరాక్స్ కేంద్రం, క్యాంటీన్ వంటి సౌకర్యాలకు అనుమతి ఇచ్చి, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆసుపత్రి అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. మార్చురీ వాహనం, అంబులెన్స్ అవసరంపై దృష్టి సారించిన కలెక్టర్, ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నందున ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుతో పాటు అవసరమైన పరికరాలు, సిబ్బంది నియామకానికి ప్రభుత్వానికి నివేదిక సమర్పించేందుకు కమిటీ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**సిఎం రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కల కు వినతి పత్రం**



**మంచిర్యాల , 8 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. బుధవారం హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కలను కలిసి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 7, అక్టోబర్,2024 న ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చెన్నూరు ఎమ్మెల్యే ప్రస్తుత రాష్ట్ర మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి పదవీ విరమణ చేసిన ఉద్యోగుల వైద్య ప్రయోజనాల కోసం ప్రస్తుతం ఉన్న 8 లక్షలకు అదనంగా మరో 2 లక్షలను కేటాయించనున్నట్లు ప్రకటించారని, అయితే ఆ హామీ ఇప్పటివరకు అమలు కాలేదని దాంతో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఆ హామీ అమలు కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. అలాగే, ఉద్యోగంలో ఉన్నవారి కోసం, విశ్రాంత ఉద్యోగుల కోసం హైదరాబాద్‌లో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి ఏర్పాటు చేసే అంశం పరిశీలనలో ఉన్నప్పటికీ, దీనిపై కూడా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్నారు. దివంగత కాకా వెంకటస్వామి ప్రారంభించిన 1998 పింఛను పథకాన్ని గత 28 సంవత్స రాలుగా సవరించక పోవడంతో, కోల్ ఇండియా అలాగే సింగరేణికి చెందిన సుమారు ఐదున్నర లక్షల మంది విశ్రాంత ఉద్యోగులు ( ప్రస్తుత పెన్షన్ దారులు ) తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో చాలామంది నెలకు ఒక వెయ్యి కంటే తక్కువ పింఛను పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పింఛను పెంపు అంశాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ లోక్‌సభలో పలుమార్లు లేవనెత్తినప్పటికీ, ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, విశ్రాంత ఉద్యోగులకు హామీ ఇచ్చిన వైద్య సౌకర్యాలు అమలు చేయాలని, సింగరేణి సీఎండీకి తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి సీతక్కను కోరినట్లు తెలిపారు

## 108, 102 అంబులెన్స్‌ల సమీక్ష

## అత్యవసర సేవలకు ముమ్మర సన్నాహాలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి** ఆసిఫా బాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో స్థానిక 108 మరియు 102 అంబులెన్స్‌ల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లలోని మెడికల్ సామగ్రి, డ్రగ్ స్టాక్, వర్కింగ్ కండిషన్‌లను పరిశీలించి రికార్డులను పరిశీలించారు. ఎండాకాలంలో వడదెబ్బ కేసులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉండటంతో, అంబులెన్స్‌లలో డ్రగ్ చిల్లర్స్, అవసరమైన మెడికల్ సామగ్రిని సిద్ధంగా ఉంచాలని, కాల్ వచ్చిన వెంటనే వెంటనే స్పందించాలని సిబ్బందికి సూచించారు. అత్యవసర సేవలను మండల ప్రజలకు అందుబాటులో ఉంచుతూ, నూతన టెక్నాలజీని అప్డేట్ చేయాలని కూడా సూచనలు ఇవ్వబడ్డాయి. ప్రజలు 100% అత్యవసర సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ రవి, మరియు 102 పైలెట్లు అర్జున్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

## పీఏడీపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం

....అవగాహన చికిత్స లేకుంటే కాలు పోయే ప్రమాదం

...డా శ్రీకాంత్ రాజు




**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి** డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పీఏడీ) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్ ఎండోవాస్క్యులర్ సర్జన్, క్లీనికల్ డైరెక్టర్ యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) డా ఎస్ శ్రీకాంత్ రాజు అన్నారు. మంచిర్యాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ ఉన్న వారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పీఏడీ) సమస్య వేగంగా పెరుగుతోందని, డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలిసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియో ప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పాడు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు. మార్కెటింగ్ మేనేజర్ నవీన్ కుమార్ పాలకుర్తి పాల్గొన్నారు.

# వైద్యులు, సిబ్బంది విధులలో సమయ పాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే పేషంట్ లకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





## కొమురం భీం జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఏప్రిల్ 8, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని బెజ్జూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టిక వార్డులు ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిత మాట్లాడుతూ.. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు, అవసరమైన వైద్య పరికరాలను సమకూర్చి ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ క్రమంలో ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలతో స్నేహభావంతో వ్యవహరించాలని తెలిపారు. వేసవి అయినందున వడదెబ్బకు గురైన వారికి వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, గర్భిణులు ఆసుపత్రుల లోనే ప్రసవాలు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాలల సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, సౌకర్యాలు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. మండల పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులను అభ్యసించాలని ఆకాంక్షించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అధికారులు, విధులకు సకాలంలో హాజరు కావాలని, సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్మోహన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిచే జారీ చేయనైనది

# ఆదిలాబాద్‌లో ఘనంగా 'ఫుడ్ సేఫ్టీ వాకథాన్'



ప్రారంభించిన అదనపు కలెక్టర్ రాజేశ్వర్










**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 8, (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ నాణ్యమైన, పో షక విలువలు కలిగిన ఆహారా న్ని తీసుకోవడం ద్వారానే సం పూర్ణ ఆరోగ్య వంతులు అవు తారని అదనపు కలెక్టర్ రాజే శ్వర్ అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వా రో త్సవాలలో భాగంగా ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి నుండి జిల్లా పరిష త్ కార్యాలయం వరకు నిర్వ హించిన వాకథా న్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెం డా ఊపి ప్రారంభించారు. అనంతరం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన స మా వేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నాణ్యమైన, పోషక విలువలు కలిగి న ఆహారాన్ని తీసుకోవ డం ద్వారానే సం పూర్ణ ఆరోగ్యాన్ని సాధించగలరని సూచించా రు. ప్రస్తుత తరుణంలో తీసుకునే ఆహారం లో రసాయ నాల వాడకం ఎక్కువైందని, వాడకాల వల్ల అనారోగ్యం బా రిన పడుతున్నారన్నారు. పో షకాలతో కూడిన ఆహారం తీ సుకోవడం వలన రోజంతా ఉ త్సాహంగా ఉంటారని సూచిం చారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆహారం, నిద్ర సరైన సమయానికి తీసుకో వాలన్నారు. సరైన ఆ హారం తీసుకుందాం – ఆరో గ్యంగా ఉందాం" అనే నినాదం తో ప్రజలు తమ ఆహారపు అ వాట్లలో మార్పులు చేసుకో వాలని పిలుపునిచ్చారు. అ నంతరం పలువురికి ఫుడ్ లైసె న్స్ లను అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆహా ర భద్రత అధికారి ప్రత్యూష, జిల్లా సంక్షేమ అధికారి మి ల్కా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రి మ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ నాయక్, వైద్యులు దీపక్ పుష్కర్, నరేం దర్, ఇతర అధికారులు, అంగ న్వాడీలు, విద్యార్థులు, తదిత రులు పాల్గొన్నారు.

## బంబారా గ్రామపంచాయతీ కార్యాలయంలో డిపిఓ ఆకస్మిక తనిఖీ



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ వాంకిడి మండ లంలోని బంబారా గ్రామపంచాయతీ కార్యాలయంలో డిపిఓ బిక్షపతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలో గ్రామపం చాయతీ రిజిస్టర్లు పరిశీలించి, రికార్డుల నిర్వహణ, పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు విధానం పై సమీక్ష చేశారు. సిబ్బందికి మార్గదర్శక సూచనలు ఇచ్చి, రిజిస్టర్లు సక్రమంగా, అన్ని వివ రాలు సమయానికి నమోదు చేయాలని ప్రత్యేకంగా సూచించారు. ఈ సూచనలు పంచాయతీ సెక్రటరీ ధర్మయ్యకు అందించ బడ్డాయి. డిపిఓ బిక్షపతి అధికారులు, గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా కొనసాగిం చాలన్నారు. ఈ తనిఖీ ద్వారా గ్రామపంచాయతీ పనితీరును మరింత మెరుగుపరచడానికి మార్గదర్శకాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ సందర్భంగా, గ్రామ సర్పంచ్ బెండారే కృష్ణాజి, ఉపసర్పంచ్ జాడి సంతోష్, ఎంపీవో ఖాజ్ ఆజిజుద్దీన్ మరియు ఇతర అధికారులు డిపిఓ బిక్షపతిను సన్మానం చేశారు.

## కుమారి గ్రామంలో ఐస్‌క్రీం ప్లాస్టిక్ అమ్మకాలపై నిషేధం!

-ప్లాస్టిక్ రహిత గ్రామం దిశగా అడుగులు





**నేరడిగొండ, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుమారి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి మరియు వార్డు సభ్యుల అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించా రు. గ్రామ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఈ సమావేశంలో పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు.

**ఐస్‌క్రీం అమ్మకాలపై ఉక్కుపాదం:**

ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, చిన్న పిల్లల్లో వ్యాపించే దగ్గు, జలుబు, నిమోనియా వంటి వ్యాధులను అరికట్టేం దుకు గ్రామ పరిధిలోకి ఐస్‌క్రీం బండ్లు రాకుండా నిషేధం విధించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి గ్రామంలో ఐస్‌క్రీంలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భారీగా జరిమానా విధిస్తామని సర్పంచ్ హెచ్చరించారు.


**ప్లాస్టిక్ రహిత గ్రామమే లక్ష్యం:**

పర్యావరణానికి ముప్పుగా మారిన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. గ్రామంలోని కిరాణా షాపుల్లో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ ఇస్తార్లను (ప్లేట్లు) విక్రయించకూడదని నిర్ణయించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గడ్డం భీమ్ రెడ్డి, వాటర్ ప్లాంట్ చైర్మన్ రావు, నక్క లక్ష్మణ్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మర్సుకోల రాంజీ గోండ్ వర్ధంతి

**రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామం లో గూడెంలో నిర్వహించాలి**

**తుడుందెబ్బ పిలుపు**




**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)** ఆదివాసి పోరాట యోధుడు మర్సుకోల రాంజీ గోండ్ వర్ధంతి కార్యక్రమానికి ఏప్రిల్ 9న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో గూడెంలో నిర్వహించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ ఆదివాసి సంఘాలు ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. బ్రిటీష్ నైజాంలకు వ్యతిరేకంగా రాంజీ గోండ్ పోరాటాలు చేశారని ఆయనతో పాటు వేయి మందిని మర్రి చెట్టుకు ఉరి తీసిన విషయాన్ని గుర్తు చే శారు. ఆయన సేవలను ప్రభు త్వం గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా అయిన వర్ధంతి కార్యక్రమం చేయాలని డిమాండ్ చేశారు ఆదివాసి 9 తెగలు, ఆదివాసి సంఘ నాయకులు పటేల్ రాయిసెంటర్ సార్ మేడిలు, ఉద్యోగస్తులు ప్రజలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యమే లక్ష్యం మురుగు కాలువలను శుభ్రం చేయిస్తున్న,- సర్పంచ్



**నేరడిగొండ ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** మండలం బొరి గాం గ్రామంలో దాదాపు రెండు దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన మురుగు కాల్వల సమస్య పరిష్కార దిశగా అడుగులు పడుతున్నాయి. ఏళ్ల తరబడి కాల్వలు పూడిపోవడం తో మురుగునీరు నిల్వై దుర్వాసనలు వ్యాప్తి చెందడంతో పాటు దోమల బెడద తీవ్రరూపం దాల్చింది. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు తెలిపారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ రాథోడ్ వినేష్ గ్రామంలో ప్రధాన సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు ప్రారంభించారు. సుమారు 20 ఏళ్లుగా మనిషి లోతు వరకు మట్టి, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయిన మురుగు కాల్వలను కూలీలతో శుభ్రం చేయిస్తున్నారు. పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ పూడిక తొలగింపు పనులను వేగవంతం చేస్తున్నారు. కాల్వలు పూర్తిగా పూడిపోవడంతో మురుగునీరు వీధుల్లోకి రావడం, దోమలు విపరీతంగా పెరగడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శుభ్రపరిచే పనులు ప్రారంభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యపై బాధ్యతలు చేపట్టిన వెంటనే చర్యలు తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ మిగిలిన కాల్వలను కూడా దశలవారీగా శుభ్రపరిచి బొరిగాం గ్రామాన్ని పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని సర్పంచ్ రాథోడ్ వినేష్ తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణాపై దాడి 04 ట్రాక్టర్లు పట్టివేత

**జైపూర్ (ఏప్రిల్ 08):** ప్రజా జ్యోతి జైపూర్ మండలంలో అక్రమం గా ఇసుక రవాణా జరుగుతోందనే సమాచారంతో రెవెన్యూ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను నిర్దేశిత ప్రాంతానికి కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న సమయంలో ఈ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు రెవెన్యూ అధికారి తిరుపతి తెలిపారు. పట్టుబడిన ట్రాక్టర్లను అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. పట్టుబడిన ట్రాక్టర్లు మండలానికి చెందిన ఓ స్థానిక నాయకుడికి సంబంధించినవని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు. అక్రమ ఇసుక రవాణాను ఏ విధంగానూ సహించబోమని ఇటువంటి చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

## తాళ్లపల్లి వేణుకుమార్ గౌడ్ 14వ వర్ధంతి



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 8** ప్రజా జ్యోతి తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు, అమరవీరు తాళ్లపల్లి వేణుకుమార్ గౌడ్ 14వ వర్ధంతి సందర్భంగా రెబ్బెన బస్టాండ్ సమీపంలో నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించబడింది. వేణు తండ్రి తాళ్లపల్లి ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై వీరాచరణ చిత్రపటానికి పూలమా లలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు పాల్గొని వీర జయంతిని ఘనంగా గుర్తుచేశారు. ప్రజలు మజ్జిగ, పండ్లను పంపిణీ చేశారు. వక్తలు ఈ సందర్భంగా రెబ్బెన మండలానికి వేణుకుమార్ గౌడ్ పేరును పెట్టి, మండల కేంద్రంలో విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించామని తెలిపారు.

## వివాహా వేడుకలలో పాల్గొన సర్పంచ్ విమల బాయి



**కెరమెరి ఏప్రిల్ 8, ప్రజజ్యోతి** కెరమెరి మండల కేంద్రంలోని కార్సెత్తగూడ గ్రామంలో వివాహ వేడుకకు ముఖ్య అతిథి సర్పంచ్ కార్పెత విమలబాయి పాల్గొన్నారు కుటుంబం వారి వివాహ వేడుక ఘనంగా జరిగింది. సందర్భంగా నూతన వధూవరులు వనిత – రవి లకు నూతన వస్త్రాలను అందజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆశీర్వదించారు. అలాగే వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కుటుంబ సభ్యులతో సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హిరు, మాజీ సర్పంచ్ మొహర్లే బాపూరావు, గ్రామ పెద్దలు కార్పెత సుంగు పాల్గొన్నారు.

## గోడపత్రులు ఆవిష్కరించిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు



**మంచిర్యాల, 8 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ఏప్రిల్ 14న నిర్వహించ నున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని హనుమకొండ కేడీసీ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు సంబంధించిన గోడపత్రులను మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్ట్ ప్రాంగణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్లల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పెద్దపల్లి పార్లమెంట్ జోన్ ఇంచార్జి వరికిల్ల మల్లేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కాదాసి రవీందర్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి గోమాస బ్రహ్మానందం, మందమర్రి మండల నాయకులు దుర్గం గంగారాం, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్, నాయకులు ఆర్నకొండ చంద్రయ్య, మంచిర్యాల పట్టణ నాయకులు కుమ్మరి కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సమస్యలపై మంత్రు లు, ఎమ్మెల్యేలు, అధికారుల తో హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం

**పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**గిరిజన గ్రామాల రోడ్లకు అట వీ అనుమతులు వెంటనే క ల్పించాలి**

**పలు ప్రాంతాల్లో కావలసిన 3 ఫేస్ విద్యుత్ కొరకు అటవీ అ ధికారులుఇబ్బందులుపెట్టొద్దు**

**గిరి వికాసం బోర్ వేల్స్ కు అనుమతి ఇవ్వాలి**

**గ్రామాల్లో బలవంతంగా ప్లాం టేషన్లు చేయకూడదు**



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 8, (ప్రజా జ్యోతి)** అటవీ సమస్యల పై మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమీక్ష సమావేశా నికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాద వ్ మాట్లాడుతూ బోథ్ నియో జకవర్గంలో గల అనేక గిరిజన గ్రామాలకు స్వాతంత్ర్యం వచ్చి నప్పటి నుంచి ఇప్పటి వరకు కనీస రోడ్డు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతు న్న దృష్ట్యా గ్రామాలకు బీటీ రో డ్ల నిర్మించేందుకు అటవీ అ నుమతులు కల్పించాలని డిమాండ్ చేశారు. బోథ్‌నియో జకవర్గంలో అనేక గ్రామాలకు ఇప్పటికి కనీస విద్యుత్ సౌకర్యాలు లేకపోవడం బాధాకరం అన్నారు. విద్యుత్ సౌక ర్యాలు లేని గ్రామాల్లో 3 ఫేస్ విద్యుత్ సరఫరా కొరకు తక్ష ణమే అనుమతులు కల్పించా లని అన్నారు. గిరి వికాసంలో భాగంగా మంజూరు అవుతు న్న బోర్లకు అటవీ అధికారులు అడ్డుకొని గిరిజన రైతులకు అన్యాయం చేయొద్దని కోరారు. అటవీ ప్రాంతాలలో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములలో బలవంతపు మొక్కల పెంపకం చేయవద్దని అన్నారు. అనేక గ్రామాల్లో అటవీ అధికారులు బలవంతపు మొ క్కలు నాటడం సరికాదని ఆ కార్యక్రమాలను వెంటనే ఆపేయ్యాలని సూచించారు.

# ప్రత్యేక కథనం......

## సింగరేణిలో కవిత దూకుడు... కొత్త పార్టీ ప్రకటనలతో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయా..?
### ఈనెల 12న కేటీఆర్ కోల్ బెల్టుకు రాక..

**మంచిర్యాల, 8,ఏప్రిల్ ( ప్రజా జ్యోతి ):** సింగరేణి కార్మిక రాజకీయాలు మళ్లీ వేడెక్కుతున్న వేళ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దూకుడు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చలకు దారితీస్తోంది. డిపెండెంట్ కార్మికుల నియామకాల అంశంపై ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూనే, ఈ నెలలోనే కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన “సేవ్ సింగరేణి” రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత మాట్లాడుతూ, కార్మికుల నియామకాల జోలికి వస్తే ప్రభుత్వం తాట తీస్తామని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై స్పందిస్తూ, కార్మికులపై విచారణ పేరుతో వేధింపులు అంగీకరించబోమన్నారు. “ప్రభుత్వ అవినీతిపై విచారణకు సిద్ధమా?” అంటూ సవాల్ విసిరారు.

**కొత్త పార్టీతో బీఆర్ఎస్‌కు షాక్..?**

ఇదిలా ఉండగా, కవిత కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రకటనతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలపై చర్చ మొదలైంది. ముఖ్యంగా ఆమె ఏర్పాటు చేయబోయే పార్టీ పరోక్షంగా టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) ఓటు బ్యాంక్‌ను ప్రభావితం చేస్తుందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.సింగరేణి ప్రాంతంలో కార్మిక వర్గంపై ఉన్న కవిత పట్టు దృష్ట్యా, ఆమె కొత్త పార్టీకి ఆ వర్గం నుంచి మద్దతు లభిస్తే బీఆర్ఎస్‌కు ఇది పెద్ద సవాల్‌గా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**టీబీజీకేఎస్ నుంచి హెచ్ఎంఎస్ వరకూ... కవిత ప్రయాణం**

సింగరేణి కార్మిక రాజకీయాల్లో కల్వకుంట్ల కవితకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. టీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవాధ్యక్షురాలిగా వ్యవహరిస్తూ సంఘ కార్యకలాపాలపై కీలక పాత్ర పోషించారు.అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కూడా సింగరేణి కార్మిక వర్గం ఓటు బ్యాంక్‌పై ప్రభావం చూపగలిగిన నాయకురాలిగా ఎదిగారు. అయితే 2023 తర్వాత రాజకీయ పరిణామాలతో టీబీజీకేఎస్ బలహీనపడగా, కవిత కూడా ఆ సంఘం నుంచి దూరమయ్యారు. తదుపరి హెచ్ఎంఎస్ కార్మిక సంఘంతో అనుబంధం ఏర్పరుచుకుని గౌరవ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి, తెలంగాణ జాగృతి వేదికగా మళ్లీ కార్మిక సమస్యలపై దూకుడు పెంచారు.

**హెచ్ఎంఎస్--జాగృతి సమ్మెకు సిద్ధం... డిమాండ్లు ఘాటు**

ప్రస్తుతం హెచ్ఎంఎస్--జాగృతి సంయుక్తంగా సింగరేణిలో సమ్మెకు పిలుపునివ్వడానికి సన్నద్ధమవుతున్నాయి. కార్మికులకు హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసి సొంత ఇళ్లు ఇవ్వాలి పాత వీఆర్ఎస్ విధానంలో డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించాలి విజిలెన్స్ కారణంగా ఆపిన మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి డిపెండెంట్ కార్మికులకు ఆఫీస్ ఆర్డర్లు జారీ చేయాలి కౌన్సిలింగ్ క్వార్టర్లకు అలాట్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వాలి ఈ డిమాండ్లతో కవిత, హెచ్ఎంఎస్ నాయకత్వం కార్మికుల్లో మళ్లీ ఉద్యమ జ్వాల రగిలిస్తోంది.

**అన్నా--చెల్లెలు పోటీ... కోల్ బెల్ట్‌లో ‘రాజకీయ కాక’**

ఇక కోల్ బెల్ట్ రాజకీయాలు మరింత వేడెక్కే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నెల 12న మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నట్లు సమాచారం.చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆధ్వర్యంలో ఈ పర్యటనకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. కేటీఆర్ పర్యటనతో పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచి, టీబీజీకేఎస్‌కు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ఉన్నట్లు



తెలుస్తోంది.ఇదే సమయంలో కవిత కూడా జాగృతి--హెచ్ఎంఎస్ వేదికగా కోల్ బెల్ట్‌లో పర్యటనలకు సిద్ధమవుతుండటం ఆసక్తికరం గా మారింది. ప్రస్తుతం ఎలాంటి ఎన్నికలు లేకపోయినా అన్నా--చెల్లెలు వేర్వేరు రాజకీయ, కార్మిక వేదికలపై పోటీగా పర్యటనలు చేపట్టడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

**ముగింపు... రాజకీయ భూకంపానికి సంకేతాలా?**

సింగరేణి కార్మిక సమస్యలు, ఒప్పందాల వివాదాలు, కొత్త పార్టీ ప్రకటన, అన్నా--చెల్లెలు రాజకీయ కదలికలు---ఈ అన్ని పరిణామాలు కలిసి రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మలుపుకు సంకేతాలుగా కనిపిస్తున్నాయి.రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటినుంచే వ్యూహాలు రచిస్తున్న కవిత, కేటీఆర్ అడుగులు రాజకీయ వేడి మరింత పెంచుతున్నాయి. ఈ పరిణామాలు చివరికి ఎవరికి లాభం చేకూరుస్తాయో, సింగరేణి కార్మికుల భవిష్యత్తును ఎలా ప్రభావితం చేస్తాయో చూడాల్సి ఉంది.

## హుడా సిబ్బందిని అభినందించిన ఆలయ ఉన్నతాధికారులు

**బాసర ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి)** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమం విజయవంతం కావడంతో ఆలయ హుడా సిబ్బంది తమ విధుల పట్ల ప్రత్యేక కృషి చేసిన సిబ్బందిని ఆలయ ఏఈవో గంగ శ్రీనివాస్,వేద పండితులు నవీన్ శర్మ,పిఆర్వో రాజేందర్ ఆధ్వర్యంలో సిబ్బందిని శాలువాతో సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ పరిసర క్షేత్రంలోని పువ్వుల మొక్కలు ,డెకరేషన్ ఎప్పటికప్పుడు పరిశుభ్రత నుంచి అహ్లాదకరమైన వాతావరణాన్ని కూడా సిబ్బంది కల్పించడం అభినందనీయం అన్నారు.





## పెంచికలపేట ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో 2కే రన్



**ఏప్రిల్ 8, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని పెంచికల్పేట్ మండలంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కొమురం భీం అసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో టూకే రన్ కార్యక్రమాన్ని ఎస్సై అనిల్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని నినాదాలు చేస్తూ యువకులతో కలిసి టుకే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.యువతకు మత్తుపదార్థాలు పై అవగాహన కల్పించారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. రోజువారీ జీవితంలో వ్యాయామం ఎంతో అవసరమని, ముఖ్యంగా యువత క్రీడలు, పరుగు వంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యువేషన్ డే





**సారంగాపూర్, ఏప్రిల్ 08,ప్రజా జ్యోతి** వింధ్య పాఠశాల లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించుకొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆకుల రమేష్, ప్రిన్సిపల్ ,కే.నవీన్ కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ శ్రీనివాస్, సాయినాథ్,శ్రీనివాస్ గౌడ్ ,భారతి, సుమన్య, శ్రీలత, లావణ్య, పల్లవి, మంజుల,, ప్రవంతి, సులోచన సంధ్యారాణి గౌతమి, సోని, దివ్య, హారిక , రాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## బంజారా లేక్ కబ్జాకు గురి అవుతుందని ఎమ్మెల్యే ఫిర్యాదు

**హైదరాబాద్:** బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 1 లోని బంజారా హోటల్ పక్కన ఉన్న చెరువు కబ్జా కు గురి అవ్వుతుందని స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, స్థానికులు ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ లు చెరువు పరిసర ప్రాంతాలను పర్యటించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ బంజారా లేక్ గా ప్రసిద్ది గాంచిన ఈ చెరువు పూర్తిగా కలుషితం అవడమే కాకుండా కబ్జా లకు గురివుతుందని స్థానిక ఎమ్మెల్యే దానం, కాలనీ వాసులు ఫిర్యాదు చేశారన్నారు.ఈ చెరువు గతంలో నలభై ఏళ్ల క్రితం స్వచ్ఛమైన నీటితో ఉండేదని, ప్రస్తుతం దుర్గంధంతో అత్యంత దయనీయస్థితిలో ఉందన్నారు.ఈ చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో పలు భవనాలు నిర్మాణం అయ్యాయని తెలిపారు.

# 50 సం" కాస్తులో ఉన్న భూములో పనులు చేయకుండా

**30 శాతం పట్టాలు గల భూములు అయినప్పటి కీ వ్యవసాయదారులను అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారులు**

**రైతులతో కలిసి తహసి ల్దార్ కార్యాలయం ఎదుట నిరసన:**

**తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ రహీముద్దీన్ కు వినతిపత్రం సమర్పణ:**

**సిఐటియు జిల్లా జాయింట్ సెక్రెటరీ వెలిశాల కృష్ణమాచారి:ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రగిరి సుదర్శన్:**

**ఏప్రిల్ 8, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలం లోని అత్తిలి గ్రామ పరిధిలో ఉన్న రుద్రారం, చీలపల్లి గ్రామల శివారులో గల 100 ఎకరా లకుపైగా భూములుకలవు అట్టి భూములు 50 సంవత్సరాల నుండి కాస్త లో ఉన్నవ్యవసాయ దారు లను ఫారెస్ట్ అధికారులు పని చేయకుండా తీవ్రంగా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ దీన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామని సిఐటియు జిల్లా జాయింట్ సెక్రెటరీ వెలిశాల కృష్ణమాచారి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రగిరి సుదర్శన్ అన్నారు. తాహ సిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ రెండు గ్రామాల రైతులతో కలిసి తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహసి ల్దార్ రహీముద్దీన్ కు వినతిపత్రంసమర్పించారు. అనంతరం సిఐటియు జిల్లా జాయింట్ సెక్రెటరీ వెలిశాల కృష్ణమాచారి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రగిరి సుదర్శన్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది వ్యవసాయ పనులు ప్రారంభించే సమయంలో చేన్లలోకి వచ్చి పనులు ఆపడం ఆనవాయితీగా వస్తుంది ఇక్కడ సాగు చేస్తున్న రైతులు 30 శాతం పట్టాలు గల భూములు అయినప్పటి కీ సాగు చేయకుండా అడ్డుపడడం ఫారెస్ట్ అధికారుల తీరు ను తీవ్రంగా ఖండిస్తున్నా మని అన్నారు. మిగతా రైతులకు కూడా సంవత్స రాల తరబడి చేస్తున్న భూములకు పట్టాలు చేసి ఇవ్వాలి హక్కు పత్రాలు ఇవ్వాలి ఇవేమీ చేయకుండా ఇలా ఫారెస్ట్ అధికారులను ఉసిగొలిపి వాగ్వాదాలకు తగువుకు దిగే విధంగా చూడడం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమే వామపక్షాల ఆధ్వర్యం లో చేసిన పోరాటాల ఫలితంగా 2005 చట్టం ప్రకారం వీరికి హక్కు పత్రాలు పోడు భూములకు పట్టాలు చేసి ఇవ్వాలని ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా ఇలా ఫారెస్ట్ అధికారులు భూములు సాగు చేస్తున్న వ్యవసాయ రైతల పనిని అడ్డుకోవడం సరైంది కాదనీ విమర్శించారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని సిఐటియు,ఎమ్మార్పీఎస్ తమకు అండదండగా ఉంటుందని తెలిపా రు. వెంటనే ఉన్నత అధికారులు పట్టించు కోని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని



లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గ్రామ నాయకు లు వగాడే రవి, గుర్లె శ్యామ్ రావు, బొట్టు పల్లి తిరుపతి, లోకండే నానాజీ,గుర్లె శాంత బాయి, పెట్కులే సగుణ,గుర్లే శ్రీనివాస్, మోర్లే గౌరుబాయి,డి. లింగయ్య,ఎం. లక్ష్మీ నారాయణ, రైతులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ నియోజకవర్గ చరిత్రను తిరగరాసిన ముఖ్య మంత్రి సభ

**ఇంతటి జనాదరణ చూసి ప్రతిపక్షాల గొగ్గోలు**

**సోయి తప్పి పొంతన లేని మాటలు మాట్లాడుతున్న జోగు రామన్న**

**డా" నరేష్ జాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి సన్మానించిన బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు**

**.గుడాల అనీష్ కుమార్**

**బజార్హత్నూర్ ఏప్రిల్ 08,(ప్రజా జ్యోతి)** ప్రజాపాలన-ప్రగతి ప్రణాలికలో భాగంగా బజార్హత్నూర్ మండలం పిప్రి గ్రామం లో నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బహిరంగ సభ విజయవంతం అవ్వడం మరియు మా ముఖ్యమంత్రి అలాగే మా ప్రభుత్వం పట్ల ఇంతటి జనాదరణ ఉండడం మా అందరి కార్యకర్తల్లో ఆనందాన్ని నింపిందని తెలియచేసారు.సీఎం మా జిల్లా పై ప్రత్యేక దృష్టి పెట్టడం అలాగే ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినందుకు వారికి మా నియోజక వర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాం.ప్రతిపక్షాలు ఇంతటి జనాదరణను చూసి ఓర్వలేక అర్థరహిత వాక్యాలు చేయడం హాస్యాస్పదం అని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై జోగు రామన్న చేసిన విమర్శలు కేవలం రాజకీయ ఉనికి కోసమేనని అవి పూర్తిగా అర్థరహితం అని యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనిష్ మండిపడ్డారు.పదేళ్ల పాటు అధికారం లో ఉన్నప్పటికీ ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి ని పూర్తిగా విస్మరించిన జోగు రామన్నకు ఇప్పుడు మహిళల గౌరవం గురించి మాట్లాడే హక్కు లేదన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో బతుకమ్మ చీరల పేరుతో నాసిరకం వస్త్రాలను పంపిణీ చేసి ఆడబిడ్డ ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని



మండిపడ్డారు.మా ముఖ్యమంత్రి గారు నాణ్యమైన చిలక పచ్చ రంగు చీరలను పంపిణీ చేస్తామని ప్రకటించగానే ఓర్వలేక సోయి తప్పి అతి గతి లేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.జోగు రామన్న మంత్రిగా ఉన్నపుడు ఆదిలాబాద్ జిల్లాకు చేసిన ఒక్క అభివృద్ధి పనైనా చెప్పగలరా అని సవాల్ విసిరారు.కొరటా-చనాక వంటి సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.సీఎం పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపడుతామని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్,సీనియర్ నాయకులు గాజుల పోతన్న,కసిరే పోతన్న, మహమూద్, రాంచంద ర్, కాకాజీ, మహేష్,సంఘపాల్, అమృతరావు శ్రీనివాస్, సంతోష్, వసంత్ మాజీ సర్పంచ్ లు రామదాస్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఉట్నూర్ : ఏప్రిల్ 8 (ఆంధ్రప్రభ)** ఉట్నూర్ మండలం సర్పంచుల తో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సర్పంచులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సర్పంచ్లలతో ఉద్దేశించి గ్రామాల అబివృద్ధి కొరకు దిశ నిర్దేశం చేశారు. వేసవి లో ఎక్కడ కూడా నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారులతో కలిసి సమస్య పరిష్కరించుకోవాలి అన్నారు. అవసరం ఉన్న చోట బోర్వెల్స్ శాంక్షన్ చేస్తా అన్నారు, ప్రతి గ్రామంలో చదువుకున్న యువతను గుర్తించి బూత్ లెవెల్ ఏజెంట్లుగా నియమించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని సంక్షేమ పథకాల ను గ్రామ సభల్లో ప్రజలకు వివరించాలి. సర్పంచ్ ల రాజకీయ లక్షం గొప్పగా ఉండి,నిత్యం ప్రజా సేవలో ఉన్నవారు మంచి నాయకుడిగా పెద్ద స్థాయికి ఎదుగుతారు ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్న బిజెపి , బిఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టాలి. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి. గ్రామ అబివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర కీలకం. ఈ సమావేశంలో ఉట్నూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఆత్రం తిరుపతి, సర్పంచ్ లు ఆనంద్ రావు, హరి నాయక్ శేఖర్ మహిళ సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్



**ఖానాపూర్ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్లుగా బాధ్యతలు స్వీకరించిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ తోపాటు బిజెపి బాధ్యులు కౌన్సిలర్ ల ఇంటింటికి వెళ్లి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్స్ గుమ్ముల ఆనంద్ కుమార్ బొప్పరపు సత్యవతి బండి పెల్లి సింధుజ ప్రకాష్ గౌడ్ ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి కొండవేణి రమేష్ బిజెపి నాయకులు ఎనాగందుల నారాయణ బొప్పరపు రాజ్ కుమార్ బత్తుల నారాయణ సీతారాం దూర్గి అజయ్ తదితరులు పాల్గొన్నారు కాగా బి ఆర్ఎస్ కు చెందిన రెండో వార్డ్ కౌన్సిలర్ తాళ్లపల్లిరాజ గంగన్న పన్నెండవ వార్డ్ కౌన్సిలర్ తుడసం ఇందిరమ్మ ఆరో వార్డు కౌన్సిలర్ ప్రస్తుత మున్సిపల్ వైస్ చైర్మన్ సోయాబ్ హుస్సేన్ లను బిజెపి పార్టీ తరఫున చైర్మన్ అంకం మౌనిక మహేందర్లు స్నేహపూర్వకంగా సన్మానించినట్లు తెలిపారు ఖానాపూర్ మున్సిపల్ పీఠాన్ని బిజెపి బిఆర్ఎస్ లు కలిసి హస్తగతం చేసుకున్న విషయం పాఠకులకు విధితమే

# మహిళల, చిన్నారుల భద్రత కు మొదటి ప్రాధాన్యత

**అతివలకు ఆపదలో అండగా "ఆదిలాబాద్ షీ టీం"రాష్ట్రంలో అద్భుత ప్రదర్శన తో "ఆదిలాబాద్ షీ టీం" బృందం**

**రాష్ట్రంలో రెండవ స్థానం, క్లస్టర్ - స్థానంలో పది జిల్లాల పరిధిలో ప్రథమ స్థానం**

**ఏప్రిల్ నెల "షీ టీం" రాష్ట్ర నివేదిక విడుదల అతివలను అల్లరి చేసే ఆకతాయిల పని పట్టేందుకు "షీ టీం" అండ దండ**

**65 ఫిర్యాదులు, 9 ఎఫ్ ఐ ఆ ర్ లు, 40 ఈ పెట్టి కేసులు న మోదు, రెడ్ హ్యాండెడ్ ఆపరే షన్ 52**

**జిల్లావ్యాప్తంగా 49 అవగాహన కార్యక్రమాలు, 39 గ్రామాల సందర్శనతో అభినందనీయ ప్రదర్శన**

**డయల్ 100 లేదా 871265 9953 నెంబర్ ద్వారా షీ టీం కు సంప్రదించవచ్చు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 8, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ అతివలకు, మహిళలకు విద్యార్థినిలకు రక్ష ణగా "ఆదిలాబాద్ షీ టీం" బృందం 24 గంటలు అందు బాటు లో ఉంటూ, మహిళలకు అన్ని రకాల సేవలను అందిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రక టన విడుదల చేస్తూ, ఎలాంటి అత్యవసర సమ యంలోనై నా, మహిళలకు ఆపదలో, ఆకతాయిల వల్ల ఇబ్బందు లు, వేధింపులు, బాల్యవివా హాలకై, బస్టాండ్లలో, రైల్వేస్టేషన్ లలో వికృత చేష్టలపై నిర్భయంగా ఆదిలా బాద్ షీటీం బృందాన్ని సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. ఏప్రిల్ నెల రాష్ట్ర వ్యాప్తంగా విడుద లైన షీ టీం నివేదికలో ఆదిలాబాద్ జిల్లా షీ టీం బృందం అత్యంత చురుకుగా పనిచే స్తూ హైదరాబాద్ లాంటి నగ రాలతో పోటీ పడుతోంది.అతి వరకు, మహిళలకు, చిన్నారులకు ఎలాంటి సమస్య లు రానీయకుండా తన వంతు పాత్ర పోషి స్తూ అధికారుల ప్రశంసల ను, మన్ననలను అందుకుం టుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ "షి టీం" సభ్యులను ప్ర త్యేకంగా అభినందించారు. రాష్ట్రంలోనే అన్ని జిల్లాలు కమిషనరేట్ల పరిధిలో నిర్వ హించే షీ టీం సభ్యుల నివే దికలో ఏప్రిల్ నెలలో ఆదిలా బాద్ జిల్లా షీ టీం బృందం రాష్ట్రంలో 2వ స్థానాన్ని, క్లస్ట ర్ ఫోర్ పరిధిలో గల పది జి ల్లాల నివేదికలో మొదటి స్థానాన్ని సంపా దించి అద్భుత మైన ప్రదర్శనను సాధించిం ది. గత నెలలో ఆదిలాబాద్ షీ టీం బృందం 9 ఎఫ్ఐఆర్ కే సులను, 40 ఈ పెట్టి కేసుల ను నమోదు చేసి ఆకతాయి లా ఆగడాలకు అడ్డుకట్ట వేశారు. ముఖ్యంగా 39 గ్రా మాలను సందర్శించి మహిళలకు వి ద్యార్థినులకు మహిళల పట్ల జరుగు నేరాలు, అఘాయి త్యాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, ఫోక్సు చట్టాలపై అవగాహన కల్పిం చారు. అదేవిధంగా పా ఠశాలలు కళాశాల లను సందర్శించి ప్రత్యేకంగా విద్యార్థులకు బాలికల పట్ల జరుగు నే రాలు, బాల్యవి వాహాలు వాటిపై 49 అవగాహన కార్యక్ర మాలను నిర్వహించారు. ముఖ్యంగా షీటీం అవగాహనతో పదుల సంఖ్యలో బాల్యవివా



హాలను నిలిపివేయడం జరిగిందని తెలి పారు. రెడ్ హ్యాండెడ్‌గా 52 ఆకతాయిలను పట్టుకొని కౌన్సిలింగ్ కార్యక్ర మాల ద్వారా వారిని సన్మార్గంలో ప్రయాణించాలని, వారి కి మంచి, చెడులపై చట్టంపై అవగాహన కల్పించారు. మహి ళలు ఎలాంటి అత్యవ సర పరిస్థితుల్లోనైనా డయల్ 100 లేదా ఆదిలాబాద్ షీ టీం బృందం 8712659 953 నెంబర్ కి సంప్రదించి సహాయాన్ని పొందవచ్చని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో ఆది లాబాద్ షీ టీం బృంద సభ్య లు ఎఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ, కానిస్టేబుళ్ళు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై శ్రీకాంత్



**సారంగాపూర్, ఏప్రిల్ 08,ప్రజా జ్యోతి** జాం గ్రామ శివారులో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ లు స్వాధీనం చేసుకొని తహసీల్దార్ సంధ్య రాణి కి అప్పుచెప్పరు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఉట్నూర్ : ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి )** ఉట్నూర్ మండలం సర్పంచులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సర్పంచులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సర్పంచ్లలతో ఉద్దేశించి గ్రామాల అబివృద్ధి కొరకు దిశ నిర్దేశం చేశారు. వేసవి లో ఎక్కడ కూడా నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారులతో కలిసి సమస్య పరిష్కరించుకోవాలి అన్నారు. అవసరం ఉన్న చోట బోర్వెల్స్ శాంక్షన్ చేస్తా అన్నారు, ప్రతి గ్రామంలో చదువుకున్న యువతను గుర్తించి బూత్ లెవెల్ ఏజెంట్లుగా నియమించుకోవాలని , కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని , సంక్షేమ పథకాలను గ్రామ సభల్లో ప్రజలకు వివరించాలి. సర్పంచ్ ల రాజకీయ లక్ష్యం గొప్పగా ఉండి,నిత్యం ప్రజా సేవలో ఉన్నవారు మంచి నాయకుడి గా పెద్ద స్థాయికి ఎదుగుతారు ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్న బిజెపి బిఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టాలి. గ్రామస్థాయి లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి. గ్రామ అబివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర కీలకం. ఈ సమావేశంలో ఉట్నూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఆత్రం తిరుపతి, సర్పంచ్ లు ఆనంద్‌రావు, హరి నాయక్ శేఖర్ మహిళ సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

## అటవీ సమస్యలపై మంత్రులు, ఎమ్మెల్యేలు

**అధికారులతో హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**గిరిజన గ్రామాల రోడ్లకు అటవీ అనుమతులు వెంటనే కల్పించాలి**

**పలు ప్రాంతాల్లో కావలసిన 3 పేస్ విద్యుత్ కొరకు అటవీ అధికారులు ఇబ్బందులు పెట్టొద్దు**

**గిరి వికాసం బోర్ వేల్స్ కు అనుమతి ఇవ్వాలి**

**గ్రామాల్లో బలవంతంగా ప్లాంటేషన్లు చేయకూడదు**



**బజార్హత్నూర్ ఏప్రిల్ 08,(ప్రజా జ్యోతి)**అటవీ సమస్యలపై బుధవారం మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో హైదరాబాద్ లో జరిగిన సమీక్ష సమావేశానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ...**

రోడ్లకు అటవీ అనుమతులు బోథ్ నియోజకవర్గంలో గల అనేక గిరిజన గ్రామాలకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు కనీస రోడ్డు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించేందుకు అటవీ అనుమతులు కల్పించాలి.

**3 పేస్ కరెంట్ కష్టాలు**

బోథ్ నియోజకవర్గంలో గల అనేక గ్రామాలకు ఇప్పటికి కనీస విద్యుత్ సౌకర్యాలు లేకపోవడం బాధాకరం. విద్యుత్ సౌకర్యాలు లేని గ్రామాల్లో 3 పేస్ విద్యుత్ సరఫరా కొరకు తక్షణమే అనుమతులు కల్పించాలి.

**బోర్ వేల్స్**

గిరి వికాసంలో భాగంగా మంజూరు అవుతున్న బోర్లకు అటవీ అధికారులు అడ్డుకొని గిరిజన రైతులకు అన్యాయం చేయొద్దని కోరారు.

**బలవంతపు మొక్కల పెంపకం**

అనేక గ్రామాల్లో అటవీ అధికారులు బలవంతపు మొక్కలు నాటడం సరికాదని ఆ కార్యక్రమాలను వెంటనే ఆపేయ్యలని సూచించారు.

# పార్టీ మారుతున్న క్రమంలో జోగు రామన్నకు ఆ పార్టీ పై విమర్శలు అలవాటే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 8 (ప్రజా జ్యోతి)** మాజీ మంత్రి జోగు రామన్న ఎప్పుడు పార్టీ మారాలనుకు న్నా ఆ పార్టీపై విమర్శలు చే యడం పరిపాటిగా మారిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. గతంలో సైతం టిడి పి నుండి టిఆర్ఎస్ లో చేరే సమయంలో కేసీఆర్ పై లేని పోని ఆరోపణలు చేసి, మళ్లీ టీఆర్ఎస్ పార్టీలో చేరిన సంగ తినీ గుర్తు చేశారు. ఇప్పుడు సైతం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరేందుకే సీఎం రేవంత్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తు న్నారని విమర్శించారు. బుధవారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నాయకుల తో కలిసి ఆయన మాట్లాడా రు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చే స్తున్న అభివృద్ధిని చూసి ఓర్వ లేకనే మాజీ మంత్రి జోగు రామన్న లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఆయన చేసిన ఆరోపణాల్లో ఎలాంటి పస లేదని అన్నారు. 2013లో అప్పటి కలెక్టర్ అహ్మద్ బాబు ఆధ్వర్యంలో ఎయిర్పోర్టు కోసం 1500 ఎకరాల స్థలాన్ని గుర్తించడం జరిగిందని గుర్తు చేశారు. అప్పుడు మంత్రిగా ఉన్న జోగు రామన్న ఎంపీగా ఉన్న నగేష్ లు సీఎం కేసీఆర్ వద్దకు వెళ్లి ఎయిర్పోర్టు ఏర్పా టుకు ఒప్పించలేక పోయారని ఎద్దేవ చేశారు. 2018 ఫిబ్ర వరిలో సీఎం హోదాలో చనాక -కోరటకు వచ్చిన కేసీఆర్ భూ నిర్వాసితులకు ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ మంత్రిగా ఉ న్న జోగు రామన్న ఏ ఒక్క ఇం టినైనా కట్టించారా అని ప్రశ్నిం చారు. 9 సంవత్సరాల్లో చనా క -కోరట ప్రాజెక్టును పూర్తి




చే యలేకపోయారని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చుకే భూని ర్వాసితుల కోసం నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. 2014లో కేంద్ర ప్ర భుత్వం 60 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వా టతో 1100 కోట్ల నిధులతో మైనార్టీ స్కూల్‌ల నిర్మాణ పనులు ప్రారంభించగా ఇందు లో 600 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించింది నిజం కదా అని ప్రశ్నించారు. తాను చేసిన ఆరోపణలపై మాజీ మంత్రి రామన్న శ్వేత పత్రాన్ని విడుదల చేయడంతో పాటు సీఎం పై చేసిన అనుచి త వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సుధాకర్ గౌడ్, సంజయ్, బీడీ చారి తదితరులు పాల్గొన్నారు.

## పీఏడీపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం : డాక్టర్ శ్రీకాంత్ రాజు

**మంచిర్యాల అర్బన్ :** డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పీఏడీ) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్, ఎండోవాస్కులర్ సర్జన్, క్లీనికల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ శ్రీకాంత్ రాజు అన్నారు. బుధవారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ ఉన్న వారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పీఏడీ) సమస్య వేగంగా పెరుగుతోందని వెల్లడించారు. డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చ న్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు.

## ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన డిఎస్పీ నాగేంద్ర చారి

**రాజన్న సిరిసిల్ల** సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద మార్కండేయ ఫార్మసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిఎస్పీ నాగేంద్రచారి ప్రారంభించారు వేసవి కాలంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని డిఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భం గా డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, మరిన్ని సంస్థలు ముందుకు వచ్చి ప్రజలకు సహాయం చేయాలని సూచించారు

## కోహెడ అంగన్వాడి 2 కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ బందెల సుజాత

**కోహెడ :** సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని అంగన్వాడి 2 కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్ పర్సన్ గా సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచ్ బందెల సుజాత మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీలు బాలింతలు ఎలాంటి పోషక ఆహార లోపాలు లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్నటువంటి ఆరోగ్యలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని సమయానికి వచ్చి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని గర్భిణీలు బాలింతలు వినియోగించుకోవాలని కోరారు. తర్వాత పిల్లలకు అన్న ప్రసన్న నిర్వహించడం జరిగింది. తర్వాత అంగన్వాడి కేంద్రం నుండి ప్రైమరీ స్కూల్ కి వెళ్తున్నటువంటి ముగ్గురు విద్యార్థినులకు పోగ్రాస్ కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోహెడ గ్రామ సర్పంచ్ బందెల సుజాత, అంగన్వాడి కేంద్రం 2 టీచర్ జి. విజయ, ఆయా బందెల లక్ష్మి, ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యుడు సామాజిక కార్యకర్త డా.వేల్పుల శంకర్, టీచర్ దర్శనాల నారాయణ, సిఏ హేమలత, ఆశా వర్కర్ కొంకటి అశ్విని, విద్యార్థిని విద్యార్థులు గర్భిణీ స్త్రీలు బాలింత లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సేఫ్ మదర్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**కరీంనగర్ :** ప్రజాపాలన ప్రగతి పథకాలలో భాగంగా సేఫ్ మదర్ డే కార్యక్రమం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి జీజీహెచ్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ ప్రతి కుటుంబం మరియు సమాజం యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.


## రైతుకు భరోసా కల్పించి నష్టపరిహారం అందించాలి

**టిఆర్ఎస్ నేతల డిమాండ్.**



**బాసర ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)** బాసర మండలంలోని సూరెల్లి గ్రామంలో ఆనంద్ అనే రైతుకు చెందిన మొక్కజొన్న పంట విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైందని, రైతును రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని బాసర మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు కోర్వ శ్యామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ముధోల్ నియోజకవర్గం టిఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు డాక్టర్ కొమ్రేవార్ ఆదేశాల మేరకు రైతు వద్దకు చేరుకుని తమ పార్టీ తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని రైతుకు భరోసా కల్పించారు. కష్టపడి చేతికి వచ్చిన పంట పూర్తిగా దగ్ధం కావడంతో స్థానిక ఎమ్మార్వో పవన్ చంద్రకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు, రైతు పంట నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రెవెన్యూ అధికారులకు పార్టీ నేతలు కోరారు. దీంతో తాసిల్దార్ అన్ని విధాలుగా రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వీరి వెంట శ్రీనివాస్ ,పోశెట్టి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దారు కు వినతి పత్రం అందజేసిన అంబేద్కర్ సంఘం




**సారంగాపూర్, ఏప్రిల్ 08,ప్రజా జ్యోతి** ఇటీవల కొన్ని రోజుల నుండి వివాదా స్పదంగా నిలు స్తున్న శాతవా హన యూనివర్సిటీ లో గత కొంత కాలంగా యూనివర్సిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తున్న విద్యార్థులను ఫ్రోఫేసర్లను కేసుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తు వేధింపులకు దిగడమే కాకుండా,ప్రశ్నిస్తున్న ధళిత విద్యార్థులను ,ఫ్రోపఫేసర్లను టార్గెట్ గా భయట వ్యక్తులకు పరోక్షంగా సపర్ట్ చేస్తూ ఎవరైతే ప్రశ్నిస్తున్నరో వారినే లక్ష్యంగా యూనివర్సిటీలో అర్బన్ నక్సలైట్ లు ఉన్నారని ఫిర్యాదులు చేయించడం వంటివి చేస్తూ ధళిత విద్యార్థులను ఫ్రోఫేసర్లను వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తూన్న మని యూనివర్సిటీలో సమగ్ర విచారణ జరిపి యూనివర్సిటీ వీసీ పై చర్యలు తీసుకోవలని మండల అంబేద్కర్ సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరుతూ మండల తహసీల్దార్ సంధ్య రాణి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిస్ఐ జిల్లా అధ్యక్షులు కొంతం మురళీధర్ అంబేద్కర్ సంఘ మండల అధ్యక్షులు పిల్లి నాగయ్య, మాజీ సర్పంచ్ ధేవి శంకర్ ముత్యం సాయేంధర్ సుచిత్ కళ్యాణ్ , వికాస్ తదితరులు పాల్గొన్నారు .